

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 62 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (3-10-2021) | పేజీలు : 8

/ janaswaramNEWS / 9642067900


# దేనికైనా సై

- వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే
- అణచివేత ఇక నడవదు తొక్కేకొద్దీ పైకి లేస్తా.. తొక్కి నారతీస్తా
- బిచ్చమేస్తే సరిపోదు.. పవర్ కావాలి
- బీసీ, దళిత, మైనారిటీలకు అధికారం రావాలి
- కాపు, తెలగ, ఒంటరి, బలిజలు పెద్దన్న పాత్ర పోషించాలి
- కులాల ఐక్యత నా కల.. అన్ని కులాల్నీ కుళ్లబొడుస్తున్నారు
- కలిసికట్టుగా వైసీపీని తరిమికొట్టాలి.. పవన్ పిలుపు
- లక్షా 26వేల కి.మీ.లలో గుంతలేని రోడ్డేది?
- నేనొస్తున్నానని రోడ్లు వేస్తున్నారు..
- జనసేనకు వైసీపీ భయపడిపోతోంది
- దాని పాలన దారుణం... ప్రశ్నిస్తే జైలుకా?
- వైసీపీ.. ఇక యుద్ధానికి సిద్ధమవ్వు
- ఏ సైజు కావాలో చాయిస్ మీదే: పవన్
- రాజమహేంద్రి, అనంత సభల్లో సవాల్
- గోతులు పూడ్చి రహదారిపై శ్రమదానం



## వణుకుతోంది

ధవళేశ్వరం వస్తున్నామంటే రాత్రికి రాత్రి రోడ్లు వేస్తారు. పుట్టపర్తికి మేం వస్తున్నామంటే రాత్రికి రాత్రి రోడ్లు వేస్తారు. అంటే డబ్బులు ఉన్నాయి మీ దగ్గర. భయపెట్టేవాళ్లే లేరు. మిమ్మల్ని ప్రశ్నించేవాళ్లే లేరు. ప్రశ్నించాలని నేను మిమ్మల్ని ఎందుకు మొత్తుకుంటున్నానంటే.. ప్రశ్నించేవాడంటే అధికారంలో ఉన్నవారికి భయం. జనసేన అంటే వైసీపీ గజగజా వణికిపోతోంది. వచ్చే ఎన్నికల్లో జనసేన విజయపతాకం ఎగరవేయబోతోంది.



జోరు వానను సైతం లెక్కచేయకుండా జనసేనానికి ఘనస్వాగతం పలుకుతున్న జనసైనికులు

**రాజమహేంద్రవరం/అనంతపురం, (జనస్వరం) :** ఇక నా సహనాన్ని పరీక్షించొద్దు.. వైసీపీ.. యుద్ధానికి సిద్ధమవ్వు..) ఏ సైజులో కావాలో ఎంచుకోండి. ఆల్ ది బెస్ట్' అని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వైసీపీ పాలన దారుణంగా ఉందన్నారు. హక్కుల గురించి మాట్లాడనివ్వడం లేదని... అన్యాయమని ఎవరైనా ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. దళితుల మీదే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో రోడ్లపై శ్రమదానం చేశారు. సభలో ఆయన ప్రసంగించారు. తర్వాత అనంతపురం జిల్లా కొత్తచెరువు సమీపంలోని నాగలమడక క్రాసులో రోడ్డుపై పడిన గుంతను పూడ్చి, శ్రమదానం చేశారు. ఆ రెండు చోట్లా జరిగిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. పేనుకు పెత్తనం ఇస్తే రాత్రంతా కుళ్లబొడిచినట్లుగా.. వైసీపీ కూడా అందరినీ కుళ్లబొడిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో పనులు జరగనప్పుడు, విధానపరమైన తప్పిదాలు జరిగినప్పుడు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల ద్వారా ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకెళ్లడం, వాటిని ఎత్తిచూపడం మన హక్కని చెప్పారు. పోలీసు వ్యవస్థను వాడేసుకుని.. వారిపై ఒత్తిడి తెచ్చి.. హక్కులను అణచాలనుకుంటే కుదరదని.. రాజ్యాంగపరమైన హక్కును తొక్కేయవద్దని.. తొక్కే కొద్దీ లేస్తామని స్పష్టం చేశారు. 'వైసీపీ పాలన ఎంతా దారుణంగా తయారైందంటే.. ఎవరికీ హక్కులు లేవు. మాట్లాడే పరిస్థితి లేదు. నోరు తెరిస్తే కొడతారు. ఇదేమి అన్యాయమంటే జైలుకు పంపుతారు. దళితుల మీదే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతారు. అంతూ పొంతూ లేకుండా పోతోంది. ఓ సామాన్య కార్యకర్త నుంచి ఓ మాజీ ముఖ్యమంత్రి దగ్గర నుంచి.. నా లాంటి వ్యక్తుల నుంచి ఉపరాష్ట్రపతి, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దగ్గర నుంచి.. ఎవరినీ వదల్లేదు. వాళ్లకు జరిగింది కదా మనకు జరగదని అనుకోకండి. మనకు కూడా జరుగుతుంది. ప్రజాస్వామ్యంలో ఇది ఎవరికీ మంచిది కాదు. అందుకే బాధ్యత తీసుకుని మాట్లాడుతున్నా. వైసీపీ బీజేపీ వాళ్లను కూడా వదలడం లేదు. ఆ పార్టీ కార్యకర్తలపై దాడులు చేశారు. మన జనసైనికుల పైనా దాడులు చేస్తున్నారు. వైసీపీ నాయకులు నానా చెత్తా మాట్లాడతారు. కానీ వివేకానందరెడ్డి హత్య గురించి ఒక్కరు కూడా ఎందుకు మాట్లాడరు. వైసీపీ ఓ సామాజిక వర్గానికే చెంది ఉంటే వాళ్ల చిన్నాయనను ఎవరు హత్య చేశారో పట్టుకోలేరా? వైజాగ్ లో కోడి కత్తితో దాడి చేశారు. పట్టుకోలేరా' అని ప్రశ్నించారు. బద్వేలు ఉప ఎన్నికలో పోటీ విరమించుకుంటున్నామన్నారు. సభల్లో పవన్ ఇంకా ఏమన్నారంటే..



శ్రమదానం చేస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

**కాపులు ముందుకొస్తే తప్ప మార్పు రాదు..**

కులాల ఐక్యత నా కల. కులమత రహిత సమాజ నిర్మాణం గురించి రాజ్యాంగం చెబుతోంది. కానీ అది అమలులో కష్టం. అదొక కల. కానీ కులాలు, మతాలు, వర్గాలతో ఉన్న ఈ సమాజం ఒక కులాన్ని ద్వేషించడం, వర్గశత్రువుగా చేయడం సరికాదు. కాపు, తెలగ, ఒంటరి, బలిజలకు చెబుతున్నా. మీరు ముందుకొస్తే తప్ప రాష్ట్రంలో మార్పు రాదు. గతంలో ఒక నాయకుడు వచ్చాడు.. బలైపోయాడు. 2009లో ఓ నాయకుడు వచ్చాడు. అతడిని పలుచన చేసి పంపించేశారు. 2014 తర్వాత కాపు ఉద్యమాన్ని నీరుగార్చారు. ఉద్యమ నాయకుడిని అణచివేశారు. మీరు బయటకు వస్తే తప్ప.. శెట్టిబలిజ సోదరులు, తూర్పు కాపులు, కొప్పుల వెలమ కులస్తులు బయటకు రాలేరు. దళితులకు సాధికారత జరగదు.

మైనారిటీల అభివృద్ధి జరగదు. ఇంత బాధ్యత మీపై ఉంది. మీరు పెద్దన్న పాత్ర వహించాలి. మిగిలిన కులాల వారికి అండగా ఉండండి. ఎవరికి ఎవరూ శత్రువులు కారు. కమ్మ సామాజిక వర్గానికి నేను వ్యతిరేకం కాదని చెప్పడానికే టీడీపీకి మద్దతిచ్చా. అలాగే వైసీపీకి 151 సీట్లు వచ్చి, వారి నాయకుడు నన్ను ఏకవచనంతో పవన్ నువ్వు రావాలి అంటే అలాగే సార్ అన్నాను. నేను మనుషులను గౌరవిస్తాను. ఎంపీటీసీ ఎన్నికల్లో తాడేపల్లిగూడెంలో నెగ్గిన మన పిల్లలు చూపించారు. ఇంకొకరిని ఎలా గెలిపించాలో చూపించారు. మీరందరూ ఏకం కావాలి. ఏ వర్గాలకైతే అధికారం లేదో వారికి సాధికారత ఇవ్వడానికి మీరందరూ కలవాలి. సమసమాజం స్థాపించాలి. మీ అందరికీ ఇదే నా విన్నపం. చివరి శ్వాస వరకు రాజకీయాల్లో ఉంటా. అందరూ కలిస్తేనే ఎదుర్కోగలం. మనం ఎదుర్కోబోయే వాళ్లంతా పెద్దవాళ్లు. వేల కోట్లు ఉన్నవారు. కిరాయి, రౌడీ, దుష్టమూకలు ఉన్నవారు. వారిని ఎదుర్కోవాలంటే చాలా సాహసం కావాలి. టీడీపీ వల్ల కావట్లేదు.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## దేనికైనా సై



వారికి ధైర్యం లేక కాదు.. సత్తా సరి పోవట్లేదు. అందుకే జనసేన రోడ్ల మీదకు వచ్చింది. నేను పూర్తిగా సినిమాలు చేస్తే 20 కోట్ల ట్యాక్స్ కట్ట గలను. ప్రజల రుణం తీర్చుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చాను. ఈ సుదీర్ఘ యుద్ధంలో ఒకవేళ నా ప్రాణం పోతే.. దేశం నలుమూలలా నా మట్టిని చల్లండి. ఈ నేల నుంచి అన్యాయాన్ని, దాష్టీకాన్ని ఎదిరించే కత్తులం మొలవాలని చల్లండి. మాట తప్పం, మడమ తిప్పం అనే మాటలు మాట్లాడను. వైసీపీ.. యుద్ధానికి సిద్ధమవ్వండమ్మా. నేను మీ జోలికి రాలే. నేను వెళ్తా వుంటే లాక్కొచ్చి నాపై మానసిక అత్యాచారాలు జరి పారు. మరచిపోయే ప్రశ్నే లేద మ్మా. యుద్ధం కావాలన్నారు కదా.. ఏ సైజ్ యుద్ధం కావాలో చాయిస్ మీది. ఆల్ ది బెస్ట్.

**నేను పుట్టిన కులాన్ని గౌరవిస్తాను...**

కులాల ఐక్యత అవసరం. నేను పుట్టిన కులాన్ని కూడా గౌరవిస్తాను. మర్చిపోకండి. గతంలో గోదావరి జిల్లాల పర్యటనలో ఓ రెల్లి కులస్తుడు వస్తే హత్తు కోబోయాను. తాను రెల్లినన్నాడు. నేనూ రెల్లినేనని హత్తుకున్నాను. ఏ కులంలో పుట్టాలి. ఎలా పుట్టాలి అనేది మనం నిర్ణయించలేం. కానీ ఎవరితో ఎలా ఉండాలనేదే మనం చేసుకోగలం. నాకూ రెడ్డి స్నేహి తులు ఉన్నారు. నన్ను తిట్టాలనుకుంటే నా కులాన్ని ఎందుకు తిడతారని మా నాన్న మిత్రుడు శేషారెడ్డిని అడిగాను. కమ్మ, దళిత వర్గాలనే కాదు.. రెడ్డి సామాజికవర్గాన్ని కూడా నలిపేస్తున్నారని శేషారెడ్డి చెప్పారు. వైసీపీ చుట్టూ ఉన్న రెడ్లకే తప్ప మిగతావారికి అన్యాయమే. జేసీ దివాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, తమ పార్టీ రెడ్లనే వైసీపీ నలిపేస్తోంది. కులంలో కొద్దిమందికి మాత్రమే.. ఓ గ్రూపుకే న్యాయం. రెడ్డి సామాజికవర్గం కూడా చాలా బాధపడుతోంది. వైసీపీ చేసిన నేరాలు, ఘోరాలను చూసి రాళ్లతో కొట్టి చంపేయాలి. కానీ ఎంతో సహనంగా ఉన్నాం.

**ఏ ప్రభుత్వమూ ఆపలేదు..**

ప్రజాస్వామ్యంలో మనకు పనులు జరగనపుడు, రాజ్యాంగం ద్వారా ఏవైతే మనకు హక్కులు ఇచ్చారో.. అవి నెరవేర్చనపుడు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం మన హక్కు. దీనిని ఏ ప్రభుత్వం కూడా ఆపలేదు. ఇది ఏపీ ప్రభుత్వం తెలుసుకోవాలి. రాజ్యాంగం కల్పించిన హక్కును మీరు ఇలా అడ్డుకోలేరమ్మా! పోలీసు శాఖ వారికి కూడా మేం విన్నపం చేసుకుంటున్నాం. మీ కష్టాలు తెలిసినవాడిని. ఒక పోలీసు కానిస్టేబుల్‌గా జీవితాన్ని ప్రారంభించినవాడు నా తండ్రి. మీ కష్టాలు ఎలా ఉంటాయో నాకు తెలుసు. మీరు బ్యారికేడ్లు వేసినా, అడ్డులు పెట్టినా, లాఠీచార్జిలు చేసినా, నన్ను ఆపినా.. మిమ్మల్ని అర్థం చేసుకోగలను. తప్పు మీది కాదు. మిమ్మల్ని నడిపే మీ ప్రభుత్వానిది. పోలీసులకు జీతాలే కాదు... టీఏ, డీఏలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం దగ్గర డబ్బులున్నా.. టీఏ, డీఏలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోంది. సభకు ఎన్ని ఆటంకాలో!ఈ రోజు లక్షమందితో జరగాల్సిన సభ ఇది. ఎన్ని ఆటంకాలు కల్పించారో! ఏకంగా 4,072 పెద్ద వాహనాలను ఆపేశారు. ఇక బైకులు ఎన్నో చెప్పలేను. జనసేన అంటే ఈ ప్రభుత్వం ఎంత భయపడుతుందో అర్థమవుతోంది. మార్పు మొదట చిన్నగా కనిపిస్తుంది. ఓ భవన నిర్మాణ కూలీ జనసేన ఎంపీటీసీ అయ్యాడు. ఓ స్కూల్ టీచర్ కేవలం రూ.2వేలు ఖర్చుచేసి సర్పంచ్ అయ్యారు. ఓ తల్లి ఇంటింటికీ తిరిగి తన కొడుకును ఎంపీటీసీ సభ్యుడిని చేశారు. మార్పు వస్తోంది. 2009 నుంచి రాజకీయాల్లోనే ఉన్నాను. పారిపోలేదు. నిలబడే ఉన్నాను. పారిపోను. పోతే ప్రాణం పోవాలి. కోపం ఓ అరుదైన కళ. యువత దానిని దాచుకోవాలి. తారాజువ్వలా వదలేయకూడదు. కోపాన్ని దాచుకునే కళ గోదావరి జిల్లాల్లో లేదు. సర్రున వచ్చి సర్రున తగ్గిపోతుంది. ట్రైనింగ్ కోసం రాయలసీమ పంపిస్తాను. మనం మూడురోజుల్లో మర్చిపోతాం.. వారు మూడు తరాలు దాచుకుంటారు. జనసేన అంటే శత్రువులకు వెన్నులోనుంచి చలిపుట్టాలి. బుస్సున వచ్చి, బుస్సున పోకూడదు. 2009లో ఎంపీగా పోటీ చేయాలంటే చేసేవాడిని. 2014లో పదవులు తీసుకోలేదు. వచ్చే ఎన్నికల్లో జనసేన విజయకేతనం ఎగురవేయబోతోంది. పోతే ప్రాణం పోవాలి కానీ రాజకీయాల నుంచి పారిపోను. నేను కోరుకుంటున్నది సామాజిక మార్పు. అప్పటి వరకూ పోరాటమే చేస్తా. నేను ఎలాంటి వాడిని అంటే.. 2005లో లైసెన్స్ తుపాకీ తిరిగి సరెండర్ చేసినవాడిని. అంటే ప్రాణం మీద తీపి లేని వాడిని. అన్నింటికీ తెగించి వచ్చాను. వైసీపీకి ఓటేస్తే ఉద్యోగాలు ఏం ఇచ్చారు. మనం భిక్షగాళ్లం కాదు. నేను పాతికేళ్ల భవిష్యత్‌ను కోరుతున్నాను. పరిశ్రమలు, ఉపాధిచ్చేవి రావాలి. రూ.రెండు వేలు, రూ.ఐదు వేలిస్తే ఓటేయడం కాదు. ఓసారి ఆలోచించండి.

# కోడికత్తి, కిరాయి మూకలకు భయపడేదే లేదు

**జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్**

**అమరావతి, (జనస్వరం) :** కోడికత్తి, కిరాయి మూకలకు భయపడే ప్రశ్నేలేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జనసేన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పార్టీ నేతలతో భేటీ అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడారు. వైసీపీ గ్రామ సింహాల ఘోంకారాలు సహజం.. జనసైనికుల సింహ గర్జనలు సహజం అని వ్యాఖ్యానించారు. 'ఘోంకారం అంటే మొరుగుట.. గ్రామ సింహాలంటే కుక్కలు. గ్రామ సింహాలు అంటే పళ్లు రాలగొట్టించుకునే కుక్కలు' అని పవన్ వివరించారు. "భయం అంటే ఎలా ఉంటుందో నేను నేర్పిస్తా. కులాల చాటున దాక్కుంటే బయటకు లాక్కొచ్చి కొడతా. సొంత చిన్నాన్న హత్యకు గురైతే చంపిందెవరో చెప్పలేరా? కోడికత్తి కేసు ఏమైందని అడిగితే మీరు స్పందించిన తీరేంటి? నాకు బూతులు రాక కాదు, బాపట్లలో పుట్టినోడిని నాకు తిట్లు రావా? నేను నాలుగు భాషల్లో బూతులు తిట్టగలను. నాలుగు రోజులు సమయమిస్తే నేర్చుకుని మరీ.. ఏ భాషలో కావాలంటే ఆ భాషలో తిడతా. వైకాపా అధినేత కూడా నా వ్యక్తిగతం గురించి మాట్లాడారు. నా తల్లిదండ్రులు నాకు సంస్కారం నేర్పారు.. నేను వైసీపీ వారిలా మాట్లాడట్లేదు. మా నాన్న నాకు ధైర్యం, తెగింపు, ధర్మరక్షణ లక్షణాలు ఇచ్చారు. వైసీపీ నేతల ఇంట్లో ఆడవారిపై తప్పుగా మాట్లాడబోమని హామీ ఇస్తున్నా" అని అన్నారు.

**ఎలా కావాలంటే అలా యుద్ధం చేస్తాం..**

"వైసీపీ నేతలకు ఏ పద్ధతిలో కావాలంటే అలా యుద్ధం చేస్తాం. 2014లో టీడీపీ, బీజేపీకి కూడా అభివృద్ధి కోసమే మద్దతిచ్చా. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే అడుగుతా. సాటి మనిషికి అన్యాయం జరిగితే స్పందించే గుణం నాలో ఉంది. ఇంట్లో వారి కారణంగా ఇష్టం లేకపోయినా సినిమాల్లోకి వచ్చా. రాజకీయాల్లో కలుపు మొక్కలను తీసేయగలను. నిజమైన ప్రెసిడెంట్ మెడల్ రావాలంటే యుద్ధాలు చేయాలి. ఏపీ ప్రభుత్వం నెలకు రూ.5000 ఇస్తే ప్రెసిడెంట్ మెడల్ ఇస్తుంది. రూ.5000కే ప్రెసిడెంట్ మెడల్, మద్యం అమ్ముతున్నారు. నిత్య దరిద్రుడు నిశ్చింత పురుషుడు అనే సామెత వైసీపీ ప్రభుత్వం నిజం చేస్తుంది. నన్ను తిడితే ఏడుస్తానని వైసీపీ నేతలు భ్రమపడుతున్నారు. నన్ను తిట్టేకొద్దీ నేను బలపడతాను తప్ప బలహీనపడను. నేను బలహీనపడక పోగా ఎవరినీ మరిచిపోయే ప్రశ్నే లేదు. నా అంతట నేను యుద్ధం చేయను, నన్ను లాగితే వదలను. అభివృద్ధి గురించి



ఏపీలో మాట్లాడటానికేం లేదు. ఏపీలో రోడ్లు వేయటానికి కూడా ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవు. ప్రజలు నావారు అనుకోబట్టే ప్రతి సన్నాసితో తిట్టించుకుంటున్నాను. కోడికత్తి, కిరాయి మూకలకు భయపడే ప్రశ్నేలేదు" అని పవన్ కళ్యాణ్ అన్నారు.

**మద్యం మామూళ్లు ఎక్కడికెళ్తున్నాయి..**


"నేను సినిమా టికెట్ల గురించి మాత్రమే మాట్లాడ.. నాకేమీ సినిమా థియేటర్లు లేవు. మీ వైకాపా నేతలకే థియేటర్లు ఉన్నాయి. నా మొదటి సినిమాకు మా బావ అరవింద్ రూ.5వేలు ఇచ్చారు. జానీ సినిమాకు తీసుకున్న డబ్బు మొత్తం వెనక్కి ఇచ్చేశా. మా కష్టార్జితం పై ప్రభుత్వం పెత్తనం ఏమిటని మాత్రమే అడిగాను. అడిగిన దానికి సమాధానం చెప్పకుండా కాట్ల కుక్కల్లా అరుస్తున్నారు. వైసీపీ వాళ్ల సొంత డబ్బు ఎప్పుడైనా ఎవరికైనా ఇచ్చారా? సైనిక సంక్షేమ బోర్డుకు రూపాయైనా ఇచ్చారా? రూ.లక్ష కోట్లు సంపాదించినా ఎంగిలి చేత్తో కాకిని కూడా విదల్చరు. ప్రజలు ప్రతి పనికి ప్రభుత్వానికి పన్ను కడుతున్నారు. భారతీ సిమెంట్‌ను అందరికీ ఉచితంగా పంచవచ్చు. అడిగిన దానికి సమాధానం చెప్పని వైసీపీ వాళ్లకు సిగ్గుండాలి. వైసీపీ నేతలు బెదిరిస్తే భయపడటానికి ఇడుపులపాయ ఎస్టేట్ కాదు. జగన్ ప్రమాణ స్వీకారానికి రమ్మని ఆహ్వానించిన రోజే ఓ మాట చెప్పా. నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తానని ఆనాడే వైకాపా వాళ్లకు చెప్పా. వైసీపీ సర్కార్ అమ్మే మద్యంలో మామూళ్లు ఎక్కడికెళ్తున్నాయి. వైకాపా వద్ద కిరాయి మూకలు ఎన్ని ఉన్నా భయపడను. భగత్ సింగ్, బోస్, గాంధీలకు తలవంచుతా. వైసీపీ నాయకుల తాట తీస్తాను తప్ప తలొంచను. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ఆడపడుచులను తిట్టిస్తారా? వైకాపా నాయకులకు ఆడబిడ్డల్లేరా? ఇంట్లో ఆడపడుచులు లేరా? జీతాలు, పింఛన్లు ఠంచనుగా ఇవ్వలేని దుస్థితిలో ఏపీ ఉంది. వితంతు పింఛన్లు సకాలంలో ఇవ్వలేని దుస్థితి. నేను రూ.కోట్లు పన్ను కట్టే సినీరంగం నుంచి వచ్చినవాడిని. ప్రజారాజ్యం పార్టీ వేళ అన్నకు అండగా ఉండామనుకున్నా. నేరుగా రాజకీయాల్లోకి రావాలని ఏనాడూ అనుకోలేదు. 2014లో టీడీపీకి మద్దతిచ్చినా ఏ సాయం పొందలేదు. పార్టీ ఆఫీస్ కోసం టీడీపీ ప్రభుత్వాన్ని స్థలం కూడా అడగలేదు. నేను ఇచ్చే వాడినే తప్ప తీసుకునే వాడిని కాదు. జనం కోసం నా పౌరుషాన్ని తగ్గించుకుంటాను. 151 సీట్లు గెలిచిన పార్టీ.. అందరినీ చంపేద్దామనుకుంటే ఎలా? అందరినీ భయభ్రాంతులను చేసి పాలించడం సాధ్యమేనా? 2014లో చంద్రబాబు నా ఆఫీసుకు వచ్చారు. చంద్రబాబును రమ్మనటానికి కారణం మాకు గౌరవం కోరుకోవటమే. నా ఆత్మాభిమానంపై దెబ్బకొడితే అంతే గట్టిగా బదులిస్తాం. నేనెప్పుడూ డబ్బు వెంట పడలేదు" అని పవన్ అన్నారు.

**అమరావతిని కొనసాగించమని బీజేపీకు చెప్పా**

"కేంద్రంతో పోరాడదామంటే నన్ను గెలిపించలేదు. విశాఖలో గెలిపించి ఉంటే విశాఖ ఉక్కు కోసం నిలబడేవాడిని. వైసీపీకు ఓట్లేసి నన్ను పనిచేయమనడం భావ్యమా? అయినా నా శక్తి మేర పనిచేస్తా. పాతికేళ్లు జనంలో పనిచేస్తానని 2014లో చెప్పా. నన్ను గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా. ఆడబిడ్డ వైపు చూడాలంటే భయపడేలా శాంతిభద్రతలు కాపాడతా. కులాలకు సంబంధించి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నా. అన్ని కులాలు ఐక్యంగా ఉండకపోతే ప్రజలే నష్టపోతారు. స్నేహానికైనా వైరానికైనా నేను సిద్ధమే. నా ఆర్థిక మూలాలు దెబ్బకొడతానంటే అభ్యంతరం లేదు. నన్ను కాపులతోనే కాదు అన్ని కులాలతో తిట్టించండి. ఏ కులం నూరు శాతం ఎవరితోనూ ఉంటుందని అనుకోను. కాపులు నాతో ఉంటే కాకినాడలో ద్వారంపూడి నన్నెలా తిట్టగలిగేవారు? కాపు ఉద్యమంలో వైసీపీ వారే చొరబడి అలజడి సృష్టించారు. తుని రైలు ఘటనప్పుడు వైకాపా వర్గాలు అల్లర్లు రేపాయని సమాచారం. కులాల తగాదాలతో రాష్ట్ర అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం తగలబెట్టేస్తోంది. అమరావతిని కొనసాగించమని బీజేపీకు చెప్పా. ప్రత్యేక హోదా కోసం గట్టిగా పోరాడా. ప్రత్యేక హోదా విషయంలో నాకు అండగా ఉండాల్సిన వారే బంధాలు వేశారు. వైకాపా దుష్పపాలన అంతమొందించే సమయం ఆసన్నమైంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వాలు మారబోతున్నాయి. ఓడిపోతానని నేనూ అనుకోలేదు. వైసీపీ ఓడిపోతుందని వారు అనుకోకపోవచ్చు. ఊహించనివి జరగడమే ఎన్నికలంటే. ఇప్పుడు 151 సీట్లు వచ్చిన వైసీపీకు 15 సీట్లు రావచ్చుగా! వచ్చే ఎన్నికల్లో అధర్మం ఓడి ధర్మంగా పాలించే ప్రభుత్వం వస్తుంది. అప్పుడు పాండవ సభ ఎలా ఉంటుందో చూపిస్తాం" అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# గులాబ్ తుపాను బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి

**జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్**



**హైదరాబాద్, (జనస్వరం) :** గులాబ్ తుపాను సృష్టించిన బీభత్సం, భారీ వర్షాల వల్ల ఉత్తరాంధ్ర నుంచి, కృష్ణా జిల్లా వరకూ అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయి.. వేలాది ఇళ్ళల్లోకి నీళ్ళు ప్రవేశించి జనజీవనం అస్తవ్యస్తం కావడం బాధాకరమని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. ఉత్తరాంధ్రలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయం దెబ్బ తినడంతో ప్రజలు అంధకారంలో ఉన్నారని అన్నారు. వీలైనంత త్వరగా విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలను పునరుద్ధరించాలని సంబంధిత శాఖలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జనసేన నాయకులు, శ్రేణులు తమ పరిధిలో బాధితులకు సహాయపడాలని కోరారు.

**ప్రకృతి విపత్తులకు నష్టపోయే వర్గం రైతాంగమే :**

"అప్పులు చేసి, కాయకష్టంతో సాగు చేసే రైతులు తుపాన్లు, భారీ వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బ తింటున్నారు. గులాబ్ తుపాను మూలంగా సుమారు 2 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిసింది. ఎక్కువ మేర వరి దెబ్బతిందని, పంట నష్ట పరిహారం లెక్కించడంలో ప్రభుత్వం అనుసరించే విధానాలు మారితేనే రైతులకు మేలు జరుగుతుంది. నామమాత్రపు సాయంతో సరిపెడితే ప్రయోజనం ఉండదు. నివర్ తుపాను సమయంలో పంటలు దెబ్బ తిన్న ప్రాంతాల్లో పర్యటించినప్పుడు రైతులు, కౌలు రైతుల ఆవేదన స్వయంగా తెలుసుకున్నాను. ఎకరానికి రూ.25 వేలు నుంచి రూ.30 వేలు వరకూ పరిహారం ఇస్తేనే రైతులు కోలుకోగలరు. ఈ దిశగా ఇప్పుడైనా ఆలోచన చేయాలి" అని అన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు

### జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** రాజకీయంగా, భావజాలంపరంగా పవన్ కళ్యాణ్ ని ఎదుర్కోలేక వ్యక్తిగతంగా విమర్శించాలనే దుర్మార్గమైన ఆలోచనతో ప్రభుత్వ పెద్దలు వ్యూహాలు రచిస్తున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ ని ఒక్కరిని ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశ్యంతో మొత్తం సినిమా పరిశ్రమనే ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వ్యక్తులు%ాా% రిపబ్లిక్ సినిమా ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో ఆయన ఏం మాట్లాడారు? ఏ విషయాలపై ప్రస్తావించారనే అంశాలను మరోసారి ఇంటికెళ్లి ఆ వీడియో చూడాలని సూచించారు. బుధవారం మంగళగిరిలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రారంభోపన్యాసం చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా గులాబ్ తుపాను కారణంగా ప్రాణాలు కోల్పోయిన మృతులకు నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ప్రభుత్వ నిర్ణయాలు, గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం గురించి మాత్రమే మాట్లాడారు. అజ్ఞానంతో మూసుకుపోయిన పాలకుల కళ్లు తెరిపించారు. సినిమా ఇండస్ట్రీని కాపాడమంటే – పరిశ్రమను నమ్ముకొని ఉన్న లక్షలాది మంది కార్మికులను కాపాడమని. ఏ రోజూ కూడా పవన్ కళ్యాణ్ ఏ ఒక్కరిని కూడా తనతో సినిమా చేయమనో, బ్లాక్ టికెట్లు అమ్ముకోమనో, కోట్లు కావాలనో అడగలేదు. అసలు డబ్బుకు విలువిచ్చే వ్యక్తే కాదు ఆయన.

**వర్గాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకొంటున్నారు**

వైసీపీ ప్రభుత్వం నైతిక విలువలను కోల్పోయింది. రాష్ట్ర ప్రభుత్వం కనివినీ ఎరుగని రీతిలో ఆర్ధిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకొంటున్నారు. కేవలం వ్యక్తిగత దూషణలకు మాత్రమే పరిమితమై, సుపరిపాలన అందించలేని ముఖ్యమంత్రి ఉండటం మన దౌర్భాగ్యం. రాష్ట్రంలోని అధ్వాన్నమైన రోడ్ల దుస్థితిపై జనసేన పార్టీ చేపట్టిన డిజిటల్ నిరసన కార్యక్రమం చూసి ప్రభుత్వం భయపడింది. ఆ భయంతో ఏదో ఒక రకంగా ఇబ్బందిపెట్టాలని ప్రయత్నిస్తోంది. పనికి మాలిన వ్యక్తులను రెచ్చగొట్టి అలజడి సృష్టించడం జగన్ కు ఒక రకమైన ఆనందం.

**పాలన చేతకాక సీఎం ఇంట్లో కూర్చున్నారు**

పాలకులు పీఠం ఎక్కేముందు ఒకలా%ాా% పీఠం ఎక్కిన తరవాత ఒకలా మారిపోతున్నారు. అధికార పీఠం అందుకున్నాక సామాన్యుల పడుతున్న కష్టాలపై సరైన రీతిలో స్పందించడం లేదు. సంక్షేమ పథకాలు అందిస్తే చాలు లొంగిపోతారని భావిస్తున్నారు. అధికారం కోసం ఆ రోజు పాదయాత్ర చేసి, ముద్దులుపెట్టిన ముఖ్యమంత్రి%ాా% దమ్ముంటే ఈ రోజు పాదయాత్ర



చేయాలి. క్షేత్రస్థాయిలో ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకోవాలి. పరిపాలన చేతకాక, ఇంట్లో కూర్చొని పాలన చేస్తున్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు కచ్చితంగా బలంగా బుద్ధి చెబుతారు. కోవిడ్ మరణాల్లో మన రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్లిప్తతో ఎంతోమంది ఆత్మీయులను కోల్పోయాం. మన చుట్టు పక్కల రాష్ట్రాల ముఖ్యమంత్రులు పీపీఈ కిట్లు ధరించి ఆస్పత్రుల్లో బాధితులను పరామర్శిస్తుంటే.. మన ముఖ్యమంత్రి మాత్రం ఒకసారైనా ఆస్పత్రి ముఖం చూడలేదు.

**కొత్త నోటిఫికేషన్ ఇస్తే భారీగా సీట్లు గెలిచేవాళ్లం**

నిజాయతీగా రాజకీయాలు చేయాలి, ప్రతి ఒక్కరికి నాయకత్వం అప్పగించాలనే లక్ష్యంతో జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు అదే లక్ష్యం కోసం ఆయన పాటు పడుతున్నారు. పార్టీ నిర్మాణంలో భాగంగా క్రియాశీలకంగా సభ్యత్వం కార్యక్రమం చేపట్టాం. దేశంలో ఏ ఇతర పార్టీ చేయని విధంగా ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షలు బీమా అందిస్తున్నాం. లక్ష కోట్లు సంపాధించి, వేల కోట్లు దోచుకున్న నాయకుడు చేయలేని పని పవన్ కళ్యాణ్ చేస్తున్నారు. పరిషత్ ఎన్నికలు ఎలాంటి పరిస్థితుల్లో జరిగాయో అందరికీ తెలుసు. ఇతర పార్టీ నాయకులు నామినేషన్లు వేయకుండా వైసీపీ రౌడీలు ఎలా అడ్డుకున్నారో మనం చూశాం. అన్ని అడ్డంకులు దాటి జనసేన పార్టీ విజయబావుట ఎగరవేసింది. జనసేన పార్టీ కోరినట్లు ఎన్నికలకు మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసి ఉంటే అనుకున్న దాని కంటే ఎక్కువ ఎంపీటీసీ సీట్లు సాధించే వాళ్లం" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సభ్యులు ముత్తా శశిధర్, డా. హరి ప్రసాద్, మనుక్రాంత్ రెడ్డి, కోన తాతారావు, సత్య బొలిసెట్టి, టి. శివశంకర్, కందుల దుర్గేశ్, బొమ్మిడి నాయకర్, పాలవలస యశస్వి, పెదపూడి విజయ్ కుమార్, ఆర్హం ఖాన్, పితాని బాలకృష్ణ, చిలకం మధుసూదన్ రెడ్డి, బోనబోయిన శ్రీనివాస్, డా. బొడ్డేపల్లి రఘు, సాంబశివ ప్రతాప్, చిల్లపల్లి శ్రీనివాస్, గాదె వెంకటేశ్వర రావు, షేక్ రియాజ్, పోతిన మహేష్, బండ్రెడ్డి రామకృష్ణ, కొటికలపూడి గోవిందరావు, చేగొండి ప్రకాష్, బొలిశెట్టి శ్రీనివాస్, కళ్యాణం శివ శ్రీనివాస్‌లతో పాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజక వర్గాల ఇంచార్జులు, అధికార ప్రతినిధులు, జిల్లా కమిటీల సభ్యులు, పార్టీ నుంచి గెలిచిన జడ్పీటీసీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదు : మాదాసు నరసింహ



**కడప (జనస్వరం) :** సినిమా పరిశ్రమపై వైసీపీ దోపిడీని పవన్ కళ్యాణ్ కళ్లకు కట్టినట్లు రిపబ్లిక్ ఆడియో ఫంక్షన్ లో వివరించారు. అయితే పవన్ కళ్యాణ్ మీడియాను, సినిమా పరిశ్రమ బాధలు చెబుతూ వైసీపీ నాయకుల మీద దండెత్తిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చిట్వేలి జనసేన నాయకులు మాదాసు నరసింహ మాట్లాడుతూ వైసీపీ మంత్రులు పళ్లు తోమకుండానే నోళ్లేసు కుని పవన్‌పై పడ్డారు. పవన్‌పై సిబిఐ కేసులున్నాయా? ప్రజలను దోచు కున్నారా? నోరు అదుపులో పెట్టుకుని వైసీపీ నాయకులు మాట్లాడాలని హితువు పలికారు. జగనన్న వదిలిని బాణం అన్న సొంత చెల్లి షర్మిలను మోసం చేశారు. తల్లి, చెల్లి పక్క రాష్ట్రానికి వెళ్లిపోయేలా చేసింది ఎవరు? జగన్ మోహన్ రెడ్డిని మోసాన్ని ఈ ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించరు? సొంత బాబాయి హత్య జరిగితే దోషులను పట్టుకోలేక పోయారు. వేలాది మంది కష్టంతో సినిమా తీస్తే.. మీరు టిక్కెట్లు అమ్ముకుంటారా? ఇప్పుడు మీ కార్యకర్తలతో బ్లాక్ లో టిక్కెట్లు అమ్మిస్తారా? విజయవాడలో ఓ సన్నాసి మంత్రి నోటికి వచ్చి నట్లు వాగుతున్నాడు. మూడు కొబ్బరి చిప్ప లు, ఆరు చెప్పులు, బందరు రోడ్‌లో భూం భూం, వన్ టౌన్ వెస్ట్ లో వేస్ట్ ఫెలో వంటి సినిమాలు నీకు సూటవుతాయన్నారు. దేవాదాయ శాఖ నే భ్రష్టు పట్టించిన నువ్వా పవన్ ను విమర్శించేది అంటూ ఫైర్ అయ్యారు. 2014 ఎన్నికలలో ఇదే పవన్‌ను ప్లీజ్ సర్ అని బతిమలాడుకున్నది మరచిపోయారా ?? మెగా కుటుంబం ఫొటోలు పెట్టి భిక్ష అడిగిన నువ్వా పవన్‌ను తిట్టేది? ఏపీలో నీకన్న సన్నాసి, అసమర్థ మంత్రి ఎవరైనా ఉన్నారా అవసరం ఉందంటే.. వంగి వంగి దండాలు పెడతారు. మీకు ప్రకాష్ రాజ్ ను మించిన మహా నటుడు అనే బిరుదు ఇవ్వొచ్చు. ప్రజలకు మంచి చేయమని గెలిపిస్తే... దోచుకోవడం, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఇంకొక బెట్టింగ్ మంత్రి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్థాయిని విమర్శిస్తున్నారు. ఒకప్పుడు ఈయనే పవన్ కళ్యాణ్ పేరు చెప్పుకొని ఓట్లు అడుక్కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంత్రుల తీరు మారాలి

**- పొంతన లేని మాటలు పదవులు కాపాడుకోవడానికే**

**- ఎమ్మిగనూరు ఇంఛార్జ్ రేఖాగౌడ్**

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పడం చేతకాని మంత్రులు పొంతన లేని మాటలను మాట్లాడి తమ పదవులను కాపాడుకోవడానికే ప్రయత్నాలు చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అధికారం చేతిలో వుంది కదా అని నోరు అదుపులో పెట్టకుండా ఇష్టారాజ్యంగా మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా వుంటాయని, మంత్రులు తీరు మార్చుకోవాలని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక చైర్మన్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖగౌడ్ హెచ్చరించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నామని ప్రగల్భాలు చెప్పుకొనే మంత్రులకు అమాంతంగా పెరిగిన



ఇసుక, విద్యుత్ చార్జీలు, పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల రేట్లు, ఎన్ని రేట్లు పెంచారో కనపడటం లేదా అని ప్రశ్నించారు. చెత్త పన్నులు వేసుకుంటూ పాలనసాగించడం మీకే సాధ్యమన్నారు. ప్రజల అవసరాలను దూరం చేస్తూ అవసరంలేని విషయాలపై రాజ కీయ దుమారం చేయడం సిగ్గుచేటన్నారు. అధి నేత పవన్ కళ్యాణ్ సినిమా టికెట్ల విషయంలో రాజకీయ జోక్యం తగదని సినీకార్మికుల పొట్ట కొట్టొద్దని చెబితే దానికి సమాధానం చెప్పలేని మంత్రులు కులాన్ని అంటగట్టి రాజకీయం చేస్తారా? కులం చూడం మతం చూడం అనే పదానికి నిర్వచనం ఇదేనా అని ఎద్దేవాచేశారు. ఆన్‌లైన్ ద్వారా టికెట్టు అమ్మగా వచ్చిన డబ్బు పై అధికార పార్టీ ఆధిపత్యం ఎందుకని అధినేత ప్రశ్నించారే తప్ప ఆన్ లైన్ టికెట్లు అసలు వద్దు అని చెప్పలేదని పవన్ కళ్యాణ్ అభిమతం కాదన్నారు. సినీపరిశ్రమ ఎదుర్కొంటున్నా ఇబ్బందుల గురించి ప్రస్తావిస్తే ఆయన మాటలను వక్రీకరించే ప్రయత్నం చేస్తారా! ఆవేదనలో సన్యాసి అంటే పిచ్చి పట్టిన ఆంబోతుల్లా ఎవరిని అన్నాడో తెలియక బూతు పురాణాలను అంటగట్టారు తప్ప అసలైన విషయాలకు మాత్రం సమాధానం చెప్పలేదన్నారు. మీ భయం పవన్ కళ్యాణ్‌నా లేకపోతే సమస్యలపై స్పందించడం ధైర్యం లేకపోవడమా తెలియడం లేదని, అధినేత చెప్పినట్టు మీరంతా అవినీతితో ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు అని అంగీకరిస్తున్నట్లు ఉందని ఒక స్పష్టత లేని మంత్రులు మీరా అధినేతను విమర్శించేది పదవులు కాపాడుకోవడానికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని జనసైనికుల సహనాన్ని పరీక్షించ వద్దని హెచ్చరించారు.

## ధైర్యంగా ముందుకు సాగండి

### చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్



**చిత్తూరు (జనస్వరం) :** పలమనేరు నియోజకవర్గం బైరెడ్డి పల్లె మండలం లక్కనపల్లి జనసేన అభ్యర్థి మధుసూదన్ గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయడంతో కార్యకర్తలు తీవ్రంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ గ్రామానికి వెళ్ళి గాయపడిన జనసేన నాయకులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నాయకుల, కార్యకర్తల దాష్టీకాలకు అంతు లేకుండా పోయిందన్నారు. రోజు రోజుకి గ్రామాల్లో వైసీపీకి ఆదరణ తగ్గడంతో ఇలా ప్రత్యర్థుల మీద దాడులకు దిగుతున్నారు. 151 మంది ఎమ్మెల్యేలు గెలిచినా ఇంకా భయంగా గడుపుతూ మా పార్టీ కార్యకర్తల మీద దాడికి దిగుతున్నారు. మేము మా నాయకుడు ఇచ్చిన ఆదేశానుసారంగా ఓపికతో ఉన్నామని, మా సహనాన్ని పరీక్షించవద్దన్నారు. మేము ప్రత్యక్ష రంగంలోకి దాడులకు దిగితే మాకు, మీకు తేడా ఉండదన్నారు.

## పవన్ కళ్యాణ్‌ని అడ్డుకోవడం మీ తరం కాదు

### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి

**అనంతపురం, (జనస్వరం) :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతకాని పాలనతో రాష్ట్రం దుర్భిక్షం తో అప్పుల ఊబిలో కూరుకుపోయిందని.. ప్రజాసంక్షేమం అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ఈ ప్రభుత్వ పెద్దల అనాలోచిత నిర్ణయాలకు ప్రజలు మూల్యం చెల్లించకునే దుస్థితి దాపరించిందని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద కోపం ఉంటే ఆయన బి సినిమాల్ని అడ్డుకుంటే ఏమవుతుందో బాగా తెలిసిన ఈ ప్రభుత్వానికి పరోక్షంగా దెబ్బతీసేందుకు ఏకంగా ఫిలిం ఇండస్ట్రీనే టార్గెట్ చేయాలన్న దుర్బుద్ధి పుట్టిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సినిమాల పైన నియంత్రణ ఆంధ్రప్రదేశ్లో ఎందుకు అని ప్రశ్నించారు.

## గుంతలు పడ్డ రోడ్లుకు మరమ్మతులు



నర్సీపట్నం, (జనస్వరం) : నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పెద్ద బొడ్డేపల్లి నుండి చోడవరం రోడ్డు మార్గంలో చెట్టుపల్లి ఊరికి దగ్గరలో రోడ్డు గుంతలు పడి, ఇప్పటికే ప్రమాదాలు జరిగి కొంతమందికి దెబ్బలు తగలడం జరిగిందని, ఈ పరిస్థితిని చూసి చెట్టుపల్లి జనసేన పార్టీ వారు నర్సీపట్నం జనసేన పార్టీ వారి నాయకుల సహాయ సహకారాలతో రోడ్డు రిపేరు చేయడం జరిగిందని చెట్టుపల్లి జనసైనికులు తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు ఇది వరకు రాష్ట్ర ప్రభుత్వానికి మీరు రోడ్లు బాగు చెయ్యకపోతే మేమే చేస్తాం అన్న మాట ప్రకారం ఈరోజు మా గ్రామంలో మా అధినేత అక్టోబర్ రెండవ తారీకున చేస్తున్నప్పటికీ ముందుగానే చేయటం, సహాయం చేయడంలో జనసేన పార్టీ ముందుటుంటుందని చెట్టుపల్లి జనసైనికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఆముదాలవలస ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ పర్యటన



శ్రీకాకుళం (జనస్వరం) : గులాబ్ తుపాను ప్రభావంతో ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాలకు శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గంలోని పొందూరు మండలంలోని తండ్యాం, ల్కెదాం, గార పేట, మల్కాం, రాపాక, కంచరాం, కొల్లి పేట, బాణాం, లోలుగు సహా దాదాపు 12 పంచాయతీలలో నష్టపోయిన మొక్కజొన్న పంటలను నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు స్థానిక రైతులతో పాటు పరిశీలించి, వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పంట నష్టానికి సంబంధించి రైతులను ఆదుకునేందుకు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, జనసైనికులు పాల్గొన్నారు.

## భారతి సిమెంట్ ఆన్లైన్ ద్వారా విక్రయిస్తారా ?

**జనసేన ఎన్నారై సేవా సమితి ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్**



అమరావతి, (జనస్వరం) : ప్రజల సౌలభ్యం, పారదర్శకత కోసమే సినిమా టికెట్లు ఆన్లైన్ ద్వారా అంటున్న ప్రభుత్వం భారతి సిమెంట్ బస్తా రూ.100కే ఆన్లైన్ ద్వారా విక్రయిస్తుందా అని అంజన్ కుమార్ విమర్శించారు. సినిమా కలెక్షన్ కొందరికి కడుపు నిండితే సిమెంట్ వ్యాపారం ఎక్కువ మందికి మేలు చేస్తుందని, పేదల ఇళ్ల నిర్మాణం కోసమే భారతి సిమెంట్ తక్కువ ధరకు ఇవ్వాలన్నారు. కాలక్షేపం కోసం సినిమాకి వెళ్ళే వాళ్ళు ఆన్లైన్ లో టికెట్ కొనుక్కుని అగత్యం ఏమిటో ప్రభుత్వ పెద్దలే సెలవియ్యలన్నరు. నిత్యావసర సరుకుల ధరలు అదుపు చేయడం మాని చెత్తపై కూడా పన్నులు వసూలు చేస్తూ నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాధాన్యత అంశాలను విమర్శించి పవన్ కళ్యాణ్ విమర్శించేందుకు సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇకనైనా సీఎం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి భూకబ్జాలు, బెట్టింగులకు పాల్పడుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలపై కొరడా చూపించాలని అంజన్ కుమార్ అన్నారు.

# మంత్రి వెల్లంపల్లి పశ్చిమ నియోజకవర్గానికి చేసింది శూన్యం

- పశ్చిమ నియోజకవర్గ కొండప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలి
- కొండ చరియలు విరిగి పడకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్





విజయవాడ, (జనస్వరం) : చిట్టినగర్ సొరంగం ప్రాంతం వద్ద బషీర్ వీధి, నూకాలమ్మ దేవాలయం ఎదురు వీధిలో అనేక ఇళ్ళ మీద కొండచరియలు విరిగి పడిన ప్రాంతాన్ని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ సందర్శించి బాధితుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ వర్షం పడినప్పుడు ఈ ప్రాంత ప్రజలు గుండెలను అరచేతిలో పెట్టుకొని గడుపుతున్నారని, తప్పనిసరి పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారన్నారు. అనేకసార్లు పశ్చిమ నియోజకవర్గ కొండప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కొండ చరియలు విరిగి పడకుండా, ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని గతంలో కూడా ప్రభుత్వ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. కానీ గతంలో అధికారులు ఎవరూ కూడా ఆ దిశగా చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ నియోజకవర్గం లోని కొండ ప్రాంతాలు అన్నిటికీ మున్సిపల్ కమిషనర్ తప్పక రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టే విధంగా నిధులు కేటాయించి తక్షణమే పనులు మొదలు పెట్టే విధంగా చర్యలు తీసుకోగలరని, ముఖ్యంగా ఈ రోజు కొండ చరియలు విరిగి పడిన బషీర్ వీధి ప్రాంతంలో నివాసం ఉండి నష్టపోయినటువంటి 10 కుటుంబాలకు తక్షణమే మరమ్మతులు చేయించుకునేందుకు రూ. 50 వేల ఆర్థిక సహాయం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ ప్రాంతంలో మరొక్కసారి కొండ చరియలు విరిగి పడకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేయాలని, నూకాలమ్మ ఎదురు వీధిలో, బషీర్ వీధి నివాసముండే వారిపై నిత్యం కొండరాళ్ళు పడుతూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని వారికి కూడా తగు న్యాయం చేయాలని మహేష్ డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ నియోజకవర్గం నుంచి గెలిచి చేసింది శూన్యమని, వర్షాకాల సమయంలో కొండ ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడి తీవ్రమైనటువంటి ఆస్తి నష్టం సంభవిస్తున్న కొన్నిసార్లు ప్రాణనష్టం జరుగుతున్న మంత్రి దగ్గర నుంచి కనీస స్పందన లేదని, నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా గాలికొదిలేసి అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదన మీదనే దృష్టి పెట్టారని, కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం, కొండ ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులు మంజూరుకు కనీస ప్రయత్నం చేయడం లేదని, అందుకే వర్షాకాల సమయంలో కొండ చరియలు విరిగి పడిన ప్రతిసారి నష్టం జరుగుతుందని ఈ నష్ట నివారణపై కనీస దృష్టిసారించాలేని మంత్రి నిజస్వరూపాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన విజయవాడ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మోబిన, కార్యదర్శి కొరగంజి వెంకటరమణ, ధార్మిక సేవ మండలి సభ్యులు తమ్మిన రఘు, నాళ్ళంశెట్టి కూర్మా రావు, రజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షానే 'జనసేన'

- జనసేన దెబ్బకు దిగొచ్చిన మంత్రి బాలినేని
- ఒంగోలులో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు, తారు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అధినేతపై చవకబారు విమర్శలు
- జగన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం సర్వనాశనం
- స్త్రీ రక్షణ ప్రశ్నార్థకం, పౌరుడు స్వేచ్ఛకు సంకెళ్ళు
- భవిష్యత్తులో జనసేన సత్తా చూపిస్తాం
- మీడియాతో జనసేనా పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



ప్రకాశం, (జనస్వరం) : జనసేన దెబ్బకు వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టిందని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలను విస్మరిస్తే జనసేన సత్తా ఏంటో చూపిస్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ హెచ్చరించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ఇటీవల ఏపిలో రోడ్ల స్థితి గతులపై స్పందించిన అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన దెబ్బకు దిగొచ్చారన్నారు. రెండున్నరేళ్ళ పరిపాలన కాలంలో ప్రజల సమస్యలపై దృష్టి సారించిన మంత్రి, నేడు జనసేన పోరాటంతో సమస్యలపై దృష్టి పెట్టారన్నారు. ఒంగోలులో గుంతల రోడ్లను పూడ్చి తారు రోడ్డులు వేయడం వెనుక జనసేన పోరాట పటిమే అన్నారు. రెండున్నరేళ్ళ కాలంలో వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఎప్పటికైనా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది జనసేన పార్టీ అని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై కొంత మంది చవకబారు విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు సంగతేంటని ప్రశ్నిస్తుంటే, వ్యక్తిగత విమర్శలు ఈ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు సంగతేంటని ప్రశ్నిస్తుంటే, వ్యక్తిగత విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో సామాన్య పౌరుడు నుండి ప్రజాప్రతినిధి వరకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సొంత బాబాయి హత్య కేసు తేల్చకుండా తాత్సారం చేయడం, చిన్న చిన్న సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించడం వెనుక మర్మం ఏమిటని అన్నారు. ఆడబిడ్డలకు రక్షణ, భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ వదిలి రాలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజా సమస్యలు ఎలా అర్థమౌతాయని ప్రశ్నించారు. ప్రజల్లోకి వచ్చి మళ్లీ పాదయాత్రలు చేయండి. అప్పుడు మీ పాలన వలన ప్రజలంతా ఎంత అష్ట కష్టాలు పడుతున్నారో తెలుస్తోందన్నారు. విజయవాడలో డ్రగ్స్ కు సంబంధించి వైకాపా నేత పేరు బయటకు రాకుండా పక్కదారి పట్టించేందుకు, పవన్ కళ్యాణ్ పై చవక బారు విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతీ ఒక్క రూపాయి పవన్ కళ్యాణ్ కష్టపడి సంపాదించుకుంటున్నారన్నారు. హీరోగా నటించగా వచ్చిన డబ్బులోనే కొంత సేవా కార్యక్రమాలు చేయడం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఇవేమి పట్టించుకోకుండా పవన్ కళ్యాణ్ పై చవకబారు విమర్శలు చేయడం తగదన్నారు. భవిష్యత్తు జనసేన పార్టీదేన్నారు. వైకాపా పాలనకు రాష్ట్ర ప్రజలంతా విసిగిపోయారన్నారు. ప్రజలంతా ప్రత్యామ్నాయ పార్టీ జనసేన వైపు చూస్తున్నారన్నారు. భవిష్యత్తులో జనసేన దుమ్ము రేపుతోందని, అధికార పార్టీ వైకాపాకి దిబ్బతిరిగేలా సమాధానం చెబుతామని జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు కార్పొరేటర్ మలగా రమేష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

**జనసేన అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**



ప్రకాశం, (జనస్వరం) : ప్రకాశం జిల్లాలోని రైతాంగ సమస్యలు, పెరిగిన పెట్టుబడి ఖర్చులు, తగ్గిన సాగు, మద్దతు ధర పెంపు గురించి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ద పూడి విజయ్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాకనాటి గౌతమ్ రాజ్, ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, జనసేన నాయకులు చెరుకూరి ఫణి కలిసి ప్రకాశం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను, రైతుల సమస్యలను, ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై, రైతులకు అండగా జనసేన పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులపై జనసేన నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఫైర్



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి నెల్లూరు సిటీ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రుల తీరుని తనదైన శైలిలో ఎండగట్టారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గడచిన 15 ఏళ్ళలో అనేక వ్యాపారాల్లోకి అడుగుపెట్టి లక్ష కోట్లకు సంపాదించిన వ్యాపార దిగ్గజం ఎవరైనా ఉన్నారంటే అది సీఎం జగన్ మోహన్ రెడ్డినే అన్నారు. అదంతా అక్రమాస్తులని, క్విడ్ ప్రో కో క్రింద జరిగాయని ఎన్ని ఆరోపణలున్నా, 16 నెలలకు పైగా ఆయన రిమాండ్ లో ఉన్నా ఇప్పటికి కూడా అవన్నీ అవాస్తవాలని వాదించే వైసీపీ అపర మేధావులు, పేటీఎం సభ్యులు ఉన్నారన్నారు. వారి దృష్టి కోణంతో చూసినా అంతటి వ్యాపార దిగ్గజం జగన్‌కి ఒక వ్యాపారం ఎలా జరుగుద్దో తెలియదా అని ప్రశ్నించారు. సినిమా రంగం అనేది స్వచ్ఛంద సేవో, సొసైటీ సేవో, ట్రస్ట్ లా ద్వారా జరిగే సేవో కాదని, అది ఒక వ్యాపారం అని గుర్తించాలన్నారు. ఏ వ్యాపారం అయినా మార్కెట్ లో డిమాండ్ అండ్ సప్లై ల ఆధారంగానే మనుగడ ఉంటుందని, సినిమా రంగం అందుకు మినహాయింపు కాదన్నారు. పైపెచ్చు సినిమా వ్యాపారంలో ఖచ్చితమైన లాభాలనేవి ఉండవని, ఒక సినిమా హిట్ అవుద్దో, ఫ్లాప్ అవుద్దో విడుదల అయ్యే వరకు ఊహలకు కూడా అందదని పేర్కొన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించే నిర్మాతల పరిస్థితి విడుదల సమయంలో అత్యంత ఆందోళనకరంగా ఉంటుందని, రికవరీ రేటు కూడా సినిమా సినిమాకి మారుతుంటుందన్నారు. ప్రజల్లో సినిమాల పట్ల ఆసక్తి ఎలా ఉంటుందనే దానికి ఒక ఉదాహరణగా చెప్పుకోవాలంటే మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ని పెట్టి కొన్ని కోట్లు పెట్టి "సంస్కారవంతుడు" అనే టైటిల్ పెట్టి సినిమా తీసినా ఎవరూ చూడరని, అదే "బెట్టింగ్ రాజు" అని టైటిల్ పెట్టి తీస్తే మంత్రి అనిల్ ఆత్మకథ ఉందేమో అనే ఆసక్తితో అయినా చూసి కలెక్షన్లు కురిపిస్తారని ఎద్దేవా చేసారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కళను నమ్ముకున్న కళాకారులు సినిమాలు తీస్తూ తెలుగు చలన చిత్ర రంగానికి ప్రపంచంలోనే గొప్ప గుర్తింపును తెచ్చారన్నారు. సినిమా నిర్మాణం గురించి, బడ్జెట్ గురించి ఏమాత్రం అవగాహన లేని మంత్రులు కొందరు ఈ రోజు సినిమా రంగంపై వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మరుసటి రోజు మార్కెట్లో దొరికే టమాటా, ఉల్లిపాయ ధర ఎలా ఉంటుందో కూడా మన చేతుల్లో ఉండవు, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా డిమాండ్ అండ్ సప్లై లను బట్టి మారుతుంటాయన్నారు. వాటిని నియంత్రించే స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కానీ సినిమా టికెట్ రేట్ల నియంత్రణ ఎప్పటినుండో ఉందని, జగన్ ప్రభుత్వం కొత్తగా చేసేదేమి లేదన్నారు. సినీనటుల రెమ్యునెరేషన్‌లను, సినిమా బడ్జెట్ లను నియంత్రించాలని మంత్రులు మాట్లాడడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనం అన్నారు. సినీ కళాకారులు అనేది వివిధ వృత్తుల మాదిరే ఒక వృత్తి అనే జ్ఞానం ఈ మంత్రులకు లేదా అని ప్రశ్నించారు. 10 వేల రూపాయలు తీసుకుని పని చేసే ఇంజనీర్లు ఉంటారు, అదే పనికి 10 లక్షల రూపాయలు తీసుకునే వారు ఉంటారని, వెయ్యి రూపాయలు ఛార్జ్ చేసే డాక్టర్లు ఉంటారు, అదే విధంగా 10 లక్షలకు పైగా ఛార్జ్ చేసే స్పెషలిస్టులు కూడా ఉంటారన్నారు. అంతెందుకు ఒక చిన్న ఉదాహరణగా తీసుకుంటే జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసును వాదించడానికి ప్రత్యేక ఫ్లైట్ వేసి రోజుకి కోటి రూపాయలు ఇచ్చి దివంగత రామ్ జెఠ్మలానిని ఎందుకు పిలిపించుకున్నారని, రాష్ట్రంలో అంతకంటే తక్కువ తీసుకునే అడ్వకేట్లే జగన్‌కి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఏ రంగం అయినా అందులో స్థాయి ఏర్పడడం ఆయా వ్యక్తుల యొక్క ప్రతిభ, కష్టం, మార్కెట్ పరిధి, డిమాండ్‌లను బట్టి ఉంటుందని ఈ విషయాలను అజ్ఞానంతో వాగుతున్న సన్నాసి మంత్రులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఈరోజు పవన్ కళ్యాణ్ రెమ్యునెరేషన్ ఎంత తీసుకోవాలి అనేది ఆయన చేతుల్లో కూడా ఉండదని, అది సినిమా కథాకథనాలు, కాల్షీట్లు, తీసే సమయం, తారాగణం, మార్కెట్ డిమాండ్, చేసే బిజినెస్ ఇలా అనేక అంశాల ఆధారంగా ఉంటుందని తెలిపారు. సినిమా కళాకారులు వారి మార్కెట్ పరిధి, డిమాండ్ లకు అనుగుణంగానే పారితోషికాలు తీసుకుంటున్నారని, అవకాశాలు లేని సమయంలో వారు నిజాయితీగా సంపాదించుకున్న సొమ్ముతోనే బ్రతుకుతున్నారు కానీ ప్రభుత్వాల మీద ఆధారపడట్లేదని పేర్కొన్నారు. గతంలో పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి మంత్రి పదవులు పొందిన కొందరు సన్నాసులు ఇప్పుడెలాగో మంత్రి పదవి పోతుంది వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కూడా వస్తాదో రాదోనన్న సందేహంలో పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తేనే ఎమ్మెల్యే టికెట్ వస్తాదనే ఆశతో మాట్లాడుతున్నారన్నారు. అందులో ప్రముఖ సన్నాసి నెల్లూరు జిల్లా మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అని అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రిగా ఇప్పటికే అపర భగీరథుడు, జలాభిరాముడు, జలాంతర్గామి వంటి బిరుదులు సొంతం చేసుకున్న అనిల్‌కు పిల్ల వాగుకి, పోలవరానికి కూడా తేడా తెలియదని ఎద్దేవా చేసారు. తన స్థాయి మరచి పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడం ఈయనకొక ఫ్యాషన్ అని, అందులో భాగంగానే ఇప్పుడు కూడా వ్యాఖ్యలు చేశారన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాలకు బ్యానర్లు, కటౌట్లు కట్టానని తెల్పిన అనిల్ గతాన్ని మర్చిపోకపోవడం సంతోషమన్నారు. ఈరోజు అనిల్ ఒక మంత్రి అవొచ్చు కానీ పవన్ కళ్యాణ్ ముందు అతని స్థాయి బ్యానర్లు కట్టుకునేదే అని, అది తెలుసుకుని అనిల్ మసలుకోవాలని దుయ్యబట్టారు. ప్రభుత్వం దృష్టిలో పవన్ కళ్యాణ్, సంపూర్ణేష్ బాబు ఒకటే అన్నారని, మంచిదని, ప్రజల దృష్టిలో మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయినా వాలంటీర్ రమణయ్య అయినా ఒక్కటే అనేలా మంత్రుల పనితీరు ఉందని ఎద్దేవా చేసారు. మంత్రి అనిల్ ప్రభుత్వంలోనే ఉన్నారు కదా అని తెల్పుతూ పవన్ కళ్యాణ్ పన్నుల లెక్కలు, అదేవిధంగా మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, సంపూర్ణేష్ బాబులకు కట్టే పన్నుల వివరాలు, ఎవరి మార్కెట్ స్థాయి ఎంత, ఎవరెవరి సినిమాల ద్వారా ప్రభుత్వాలకు ఎంతెంత ఆదాయం చేకూరుతుందనే అంశాలను పరిశీలించాలని కోరారు. అనిల్ కు తన శాఖ మీదే కాదు కదా సాధారణ అంశాల మీద కూడా అవగాహన లేదని, కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదని దీన్ని బట్టి అర్థం అవుతుందని, ఇటువంటి వ్యక్తిని మంత్రిగా చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి దండేసి దణ్ణం పెట్టొచ్చన్నారు. ఇక మరో సన్నాసి, గుమ్మడి కాయల దొంగ ఎవర్రా అంటే భుజాలు తడుముకుని వచ్చి నేనే అని నిన్న మీడియా ముందుకు వచ్చి అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన మంత్రి పేర్ని నానిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అందరూ వారి వారి నోళ్ళల్లో వారి నాలుకలనే పెట్టుకుని ఉన్నారని, ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయినట్టు అరగంట కార్యకలాపాలు చేసే ఈ వైసీపీ సన్నాసులు ఏమి పెట్టుకుని ఉన్నారో ప్రజలందరిలో అనుమానం ఉందని ఎద్దేవా చేసారు. వకీల్ సాబ్ అనే సినిమాని మీ ప్రభుత్వం అడ్డుకుంటేనే, టికెట్ ధరల విషయంలో అన్ని సినిమాల మాదిరి అనుమతులు లేకుండా చేసినా 60 కోట్ల మేరకు ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణలో 20 కోట్లతో పోలిస్తే ఇది చాలా ఎక్కువని చెప్తున్నారంటే రాష్ట్రంలో పవన్ కళ్యాణ్‌పై ఉన్న ఆదరణకు ఇది నిదర్శనమన్నారు. ఇప్పుడు 151 సీట్లు వచ్చిన వైసీపీకి, వచ్చే ఎన్నికల్లో 15 సీట్లు కూడా రావని దుయ్యబట్టారు. ఇప్పటికే పొదుపు మహిళలు దాచుకునే డబ్బును బ్యాంకులకు ష్యూరిటీగా చూపించి అప్పులు పొందుతున్న ప్రభుత్వం,. సినిమా టికెట్ల డబ్బును ప్రభుత్వ పోర్టల్ ద్వారా దారి మళ్ళించుకుని ష్యూరిటీగా చూపించి అప్పులు పొందాలని చూస్తోందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి అనేది ఉంటే సినిమా టికెట్ల డబ్బును కాదని, రాష్ట్రంలో సొసైటీల పేరుతో నడుస్తున్న విద్య, వైద్యం ఫీజులను, బిల్లులను పోర్టల్ ద్వారా వసూలు చేయాలన్నారు. వ్యాపారాల డబ్బును కూడా ప్రభుత్వ పోర్టల్ ద్వారా వసూలు చేయాలంటే ముందుగా భారతీ సిమెంట్ వ్యాపార వ్యవహారాల డబ్బును వసూలు చేసి సీఎం జగన్ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకు మురళి రెడ్డి, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, హేమంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# కులాల పేరుతో దూషిస్తే ఖబడ్దార్

## జనసేన నాయకులు మైలేరి మల్లయ్య

**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రిపబ్లిక్ మూవీ ఆడియో ఫంక్షన్‌లో ఒక మంత్రి గురించి చేసిన వ్యాఖ్యలకు మొత్తం మంత్రులందరూ పవన్ కళ్యాణ్‌ని దూషించడాన్ని ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య తీవ్రంగా ఖండించారు. ఆయన జనసేనపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం, పారదర్శకత కోసమే సినిమా టికెట్లు ఆన్లైన్ ద్వారా అంటున్న వైసీపీ ప్రభుత్వం భారతి సిమెంట్ ఆన్లైన్ ద్వారా విక్రయిస్తుందా అని ప్రశ్నించారు. బూతులు మాట్లాడటం వ్యక్తులను కులాల వారిగా విభజించి ఆ కులాలకు సంబంధించిన వైసీపీ నాయకులతో తిట్టించి ఆ కులానికి సంబంధించిన నాయకులను ఇతర సామాజిక వర్గాలలో చిన్న చూపు చూసే విధంగా వైసీపీ అవలంబిస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండించారు. కులాలుగా మతాలుగా విభజించి నాయకుల చేత బూతు పురాణం కేరాఫ్ అడ్రస్ గా వైసీపీ ప్రభుత్వం




నిలిచింది అని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ కులాలని కలిపే ఆలోచన విధానంతో బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నాయో వారిని రాజకీయంగా ఎదగాలని జనసేన పార్టీ స్థాపించారని తెలియజేశారు. వైసీపీలో ఉన్న కాపు నాయకులు పవన్ కళ్యాణ్‌ని కులం పేరుతో విమర్శిస్తే మీరు ఎంతటి వారినైనా క్షమించేది లేదని హెచ్చరించారు. మంత్రులు మీకు ఇచ్చిన శాఖలతో బాధ్యతాయుతంగా పని చేయండి తప్ప పవన్ కళ్యాణ్‌ని తిడితే ప్రజా సమస్యలు తీరవని తెలియజేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో బలిజ కులస్తులు 50 వేల జనాభా ఉన్న బలిజలు, బడుగు బలహీనవర్గాల అందరు కలిసి 90 శాతం జనాభా ఉన్న ముఖ్యంగా బలిజ కులస్తులు వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు గెలిచి మురిసి పోతున్నారని మీరు చిన్న చిన్న పదవులు పొందిన మురిసిపోతూ మీ దగ్గరికి వచ్చిన వాళ్లకు మిమ్మల్ని నమ్ముకుని వచ్చిన వాళ్లు కూడా న్యాయం చేయలేనప్పుడు మీకెందుకు ఆ పదవులు అని తెలియజేశారు. అత్యధిక జనాభా కలిగిన బడుగు బలహీన వర్గాలు ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా, మంత్రిగా చూడాలని జనసేన ఆశయమని తెలియజేశారు. వైసీపీ మంత్రులు పవన్ కళ్యాణ్‌ని తిట్టడం పక్కనపెట్టి ఎలక్షన్లో ముందు మీరు చెప్పిన వాగ్దానాలను అమలు పరచడంలో దృష్టి పెడితే ప్రజల కష్టాలు తీరుతాయని తెలియజేశారు. వైసీపీలో ఉన్నటువంటి కాపు నాయకులు ఇంకొకసారి పవన్ కళ్యాణ్ మీద కులం పేరుతో దూషిస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకట సుబ్బయ్య, ఆంజనేయులు, రాజారామ్, గుర్రప్ప, శీను, నరసింహారావు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి పెట్టాలి

## జనసేన నాయకులు మాదాసు మురళి



**ప్రొద్దుటూరు, (జనస్వరం) :** వైసీపీ నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే విషయములో ఉన్న శ్రద్ధ ప్రజా ప్రయోజనాలపై 1శాతం వున్నా, రాష్ట్రం అభివృద్ధి పై దృష్టి పెట్టి వుంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి చెంది వుండేదని ప్రొద్దుటూరు జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళి అన్నారు. గురువారం ఆయన మాట్లా డుతూ రాష్ట్రం లోని రోడ్లు దుస్థితి పై, ఇతర ప్రజా సమస్యల పై నిరంతర పోరాటం చేస్తుంటే చూసి ఓర్వలేక ఆయన వ్యక్తిగతం పై వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరంతరం పెరిగే ధరలు కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్న ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆఫ్ఘనిస్థాన్ లో తాలిబన్ల పాలన కంటే రాష్ట్రం లో దారుణంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజాసమస్యలపై దృష్టి సాధించాలని లేనిచో ప్రజల తరపున వారి సమస్యల పరిష్కరనికై పోరాడేందుకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వెనుకడబోమని హెచ్చరించారు.

# వైసీపీ కార్యకర్తలతో బ్లాక్ టిక్కెట్లు అమ్మించేందుకే సినిమా టిక్కెట్ల వ్యాపారం

- ఎవరో కష్టపడి తీసిన సినిమా టిక్కెట్లు మీరు అమ్ముకోవడమేంటి
- మా నాయకుడి గురించి మాట్లాడడానికి ఆయన మీద సీబీఐ కేసులున్నాయా? ఈడీ కేసులున్నాయా.. 16 నెలలు జైల్లో ఏమైనా ఉన్నారా?
- ముఖ్యమంత్రి దగ్గర మార్కుల కోసమే వెల్లంపల్లి వేషాలు
- దేవుడి ఆస్తులు కొట్టేసిన దుర్మార్గపు మంత్రి
- అమ్మవారి సింహాలు కొట్టేసి తాంత్రిక పూజలు చేయిస్తున్నారు
- మెగా కుటుంబం ఫోటోలతో రాజకీయ భిక్ష పొందిన విషయం మరిచావా?
- విజయవాడలో మీడియా సమావేశంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్




విజయవాడ, (జనస్వరం) : వైసీపీ కార్యకర్తలతో థియేటర్ల ముందు బ్లాక్ టిక్కెట్ల వ్యాపారం చేయించేందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టిక్కెట్లు అమ్ముతామంటూ బయలుదేరిందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ స్పష్టం చేశారు. ఎవరో కోట్లు ఖర్చుపెట్టి సినిమా తీయడం ఏంటి? ప్రభుత్వం టిక్కెట్లు అమ్ముకోవడం ఏంటని ప్రశ్నించారు. మూడు నెలల్లో మంత్రి పదవి ఊడిపోతుందని తెలిసి.. సీఎం దగ్గర రెండు మార్కులు కొట్టడానికే మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రెస్ మీట్లు పెట్టి పవన్ కళ్యాణ్ మీద అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. మెగా కుటుంబం ఫోటో పెట్టుకుని రాజకీయ భిక్ష పొందిన వెల్లంపల్లికి మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ఆదివారం మధ్యాహ్నం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ "శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక సినిమా కార్యక్రమంలో ఈ రాష్ట్ర పరిస్థితుల గురించి, చలన చిత్ర పరిశ్రమని వైసీపీ నాయకులు ఏవిధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏ విధంగా దోచుకోవాలనుకుంటున్నారనే అంశాలపై వాస్తవ స్థితిని ప్రజలకు తెలివైఎస్సరిచే ప్రయత్నం చేశారు. తెల్లారేసరికి కొంత మంది వైసీపీ నాయకులు పాచిపళ్లు కూడా తోముకోకుండా ప్రెస్ మీట్లకు రెడీ అయిపోయి. ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. ఆయన మీద ఏది పడితే అది మాట్లాడడానికి పవన్ కళ్యాణ్ మీద 13 సీబీఐ కేసులు ఉన్నాయా? మూడు ఈడీ కేసులు ఉన్నాయా? ఆర్థిక నేరాలు చేసి 16 నెలలు జైలు జీవితం గడిపి వచ్చాడా? పవన్ కళ్యాణ్ మచ్చలేని మనిషి.. ఆయన గురించి ఇష్టారీతిన మాట్లాడితే ఉపేక్షించేది లేదు.

**తల్లికీ, చెల్లికి న్యాయం చేయలేని దుర్మార్గుడంటున్నారు**

పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే ముందు మీ నాయకుడి చరిత్ర తెలుసుకోండి. వైసీపీ విజయానికి రాత్రనక పగలనక కష్టపడిన మీ జగనన్న వదిలిన బాణం ఆయన సొంత సోదరిని ఘోరాతిఘోరంగా అవమానించి రాష్ట్రం నుంచి గెంటేసిన వ్యక్తి జగన్ రెడ్డి. ఆయన నైజం తడిగుడ్డతో గొంతులు కోసే నైజమని రాష్ట్రంలో మహిళలంతా చెప్పుకొంటున్నారు. షర్మిళకి ఆయన చేసిన అన్యాయాన్ని భరించలేక కన్నతల్లి వైఎస్ విజయమ్మ రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు. అందుకే సీఎంని తల్లికీ చెల్లికీ న్యాయం చేయలేని దుర్మార్గుడని తెలుగు రాష్ట్రాల ప్రజలు మాట్లాడుకుంటున్నారు. రెండున్నరేళ్లుగా మీ పార్టీ అధికారంలో ఉంటే సొంత బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారు. ఆయన కుమార్తె కూడా కుటుంబ సభ్యుల మీద అనుమానం వ్యక్తం చేస్తుంటే రాష్ట్ర ప్రజలకు ఇది రాజకీయ హత్యేనన్న అనుమానం కలుగుతోంది.

**వైసీపీ వాళ్ళ కోసం బ్లాక్ టికెట్స్ స్కీమ్**

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు. ప్రజల నెత్తిన పన్నుల భారం వేస్తున్నారు. రౌడీయిజం, గూండాయిజాన్ని ప్రోత్రహిస్తున్నారు. మహిళల మీద దాడులు పెరిగిపోయాయి. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఈ రాష్ట్రం నుంచి పారిపోయారు. నిరుద్యోగం పెరిగిపోయింది. విద్యా వ్యవస్థని నిర్వీర్యం చేసిన ఈ దుర్మార్గపు, దౌర్భాగ్యపు ప్రభుత్వాన్ని తిట్టడానికి మాటలు కూడా దొరకని పరిస్థితి. ఇప్పుడేమో నిర్మాతలు, దర్శకులు ఎంతో కష్టపడి సినిమా తీస్తే ఆ సినిమా టిక్కెట్లు అమ్ముంటామంటున్నారు. గతంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పినట్టు వాలంటీర్ పోస్టులు వైసీపీ కార్యకర్తలకే ఇచ్చారు. ఇంకా ఖాళీగా ఉన్న వైసీపీ కార్యకర్తల కోసం బ్లాక్ టిక్కెట్లు అమ్మించే పథకం ఏమైనా పెడతారా? ఎవరో తీసిన సినిమా టిక్కెట్లు మీరు అమ్ముకోవడం ఏంటి? వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే ఆర్టీసీ ఆస్తులు కబ్జా చేశారు. ఎయిడెడ్ విద్యా సంస్థలకు చెందిన లక్షలాది కోట్ల ఆస్తులు దోచేశారు. ఈ దుర్మార్గాలను ప్రశ్నిస్తే పోలీసుల్ని పెట్టి వేధిస్తున్నారు.

**మూడు కొబ్బరి చిప్పలు.. ఆరు కబ్జాలు..**

శనివారం విజయవాడలో ఒక సన్నాసి మంత్రి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఆ సన్నాసి మంత్రి చరిత్ర విజయవాడలో ఎవరిని అడిగినా చెబుతారు. మూడు నెలల్లో ఊడిపోయే మంత్రి పదవిని కాపాడుకునేందుకే ఇలా రెచ్చిపోతున్నారు. నువ్వు ఎంత రెచ్చిపోయినా నీకు మార్కులు పడేది లేదు. తాడేపల్లి ప్యాలెస్ లోకి ఎంట్రీ ఉండదు. ఈ బ్రహ్మానందం కామెడీలు ఆపకపోతే మాత్రం ప్రజల చేతిలో తగిన శాస్తి తప్పదు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పిన ఆస్థాన విద్వాంసుల్లో నువ్వు కూడా ఉన్నావు. నువ్వు సినిమా తీస్తే కామెడీ బాగా పండుద్ది. ఆ సినిమాకి టైటిల్స్ కూడా జనసేన పార్టీ తరపున మేమే సూచిస్తాం. మూడు కొబ్బరి చిప్పలు.. ఆరు కబ్జాలు.. ఈ టైటిల్ మంత్రికి బాగా సరిపోతుంది. అది కాకపోతే బందరు రోడ్డులో భూమ్ భూమ్.. వన్ టౌన్ వెస్ట్ లో వేస్ట్ ఫెల్లో వంటి టైటిల్స్ అతికినట్టు సరిపోతాయి. దేవుడి ఆస్తులు కబ్జా చేసి దొంగిలించే పనికి మాలిన మంత్రి నువ్వు. నువ్వు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతావా? దేవాదాయ శాఖకు గబ్బు పట్టించిన దుర్మార్గపు మంత్రివి నువ్వు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక్క కార్పోరేటర్ ని కూడా గెలిపించుకోలేకపోయిన నువ్వు జనసేన గురించి మాట్లాడుతావా? 2014లో ఎమ్మెల్యేగా ఉండి ఒక్క కార్పోరేటర్ని కూడా గెలిపించలేని సన్నాసివి జనసేన పార్టీ గురించి మాట్లాడుతావా? 2009లో సర్.. సర్ అంటూ పవన్ కళ్యాణ్ ని బ్రతిమలాడుకున్న రోజులు మర్చిపోయావా?

**మైలపడ్డ మంత్రి**

గతంలో ప్రారంభోత్సవాల పేరిట ఏం చేశావో నీ పురాణాలన్నీ విజయవాడ ప్రజలకు గుర్తే వున్నాయి. ఈ రాష్ట్రం ఇంత అరిష్టం పట్టడానికి, అధోగతి పాలవడానికి మైల మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసే కారణం. మాట్లాడేందుకు ఈ మాటలు కొంచం బాధించేవే అయినా ఇది దేవాదాయశాఖ కాబట్టి చెప్పక తప్పదు. గత ఏడాది మీ బాబాయ్, తల్లి, ఈ సంవత్సరం మీ తండ్రి కాలం చేశారు. 2022 జులై నెల వరకు ఆయనకు మైల ఉంది. మైలతో దేవాలయాలు సందర్శించవచ్చా? మఠాలకు పీఠాలకు వెళ్లవచ్చా? మైల ఉన్నా వెళ్లడం వల్ల దేవాలయాలు, మఠాలు, పీఠాలు మైలపడుతున్న మాట వాస్తవం కాదా? దీనికి మీరు చెబుతారో, మీ పార్టీ స్వామీజీలతో సమాధానం చెప్పిస్తారో చెప్పించండి. మంత్రి వెల్లంపల్లికి దైవశక్తి మీద నమ్మకం పోయింది. క్షుద్ర శక్తుల్ని, చీకటి శక్తుల్ని నమ్మి కనకదుర్గమ్మవారి రథానికున్న మూడు సింహాలను మాయం చేసి తాంత్రిక పూజలు చేయిస్తున్నారు. ఇలాంటి దుర్మార్గుడికి దేవాదాయ శాఖ కట్టపెడితే.. ఇష్టానుసారం ఆలయాల భూములు, ఆస్తులు కబ్జా చేయక ఇంకేం చేస్తారు. దైవశక్తుల మీద నమ్మకంలేని వ్యక్తుల చేతులో దేవాదాయ శాఖ పెడితే కబ్జాలు చేయక ఇంకేం చేస్తారు? రాష్ట్రవ్యాప్తంగా 150 దేవాలయాల మీద దాడులు చేస్తే.. ఒక్క ఘటన కూడా విచారణ పూర్తి చేయించలేని సన్నాసివి నువ్వు. నువ్వా పవన్ కళ్యాణ్ ని విమర్శించేది. మెగా కుటుంబం ఫోటో పెట్టుకుని రాజకీయ భిక్ష పొంది, వారి ఫోటోలతో ప్రచారం చేసుకుని ఈ రోజు పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తావా? నీ స్థాయి తెలుసుకుని మాట్లాడు.. సన్నాసి మాటలు మాట్లాడితే ఉపేక్షించేది లేదు. ఇంకా మాట్లాడితే రాష్ట్రంలో నీకన్నా సన్నాసి అసమర్థుడు ఎవరున్నారు?

**ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడండి**

ముందుగా మీరు పరిపాలన సరిగా చేయండి. మా పార్టీ గురించి మా పార్టీ నాయకుడి గురించి తర్వాత మాట్లాడవచ్చు. ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వండి. ప్రజలకు ఫించన్లు ఇవ్వండి. గోతులు పడిన రోడ్లు పూడ్చండి. అక్టోబర్ 2వ తేదీన మాకు శ్రమదానం చేయాల్సిన అవసరం లేకుండా చేయండి. రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి ఏది పడితే అది మాట్లాడుతారు. పవన్ కళ్యాణ్ గురించి ఇష్టానుసారం మాట్లాడితే ఉపేక్షించేది లేదని మరోసారి హెచ్చరిస్తున్నాం" అన్నారు.

ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర కమిటీ సభ్యులు వెన్న శివ శంకర్, లింగం శివ ప్రసాద్, సయ్యద్ మోబిన్, కొర్ర గంజి వెంకటరమణ, రెడ్డి బోయిన సాయి రాకేష్, మర్రెడ్డి రాఘవరెడ్డి, ధార్మిక సేవ మండలి సభ్యులు రేవటి రమాదేవి, నారమా శెట్టి కూర్మా రావు, జనసేన నాయకులు, షేక్ అమీర్ భాషా, బావి శెట్టి శ్రీను, వడ్డాది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చొంపి గెడ్డ వంతెన వెంటనే నిర్మించాలి



**జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు డిమాండ్**

అరకు, (జనస్వరం) : చొంపి గెడ్డ వంతెన వెంటనే నిర్మించాలి జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా జనసేన పార్టీ నాయకుడు మాదాల శ్రీరాములు మాట్లాడుతూ అరకు వెలి మండలం చొంపి పంచాయితీ అరకు వెలి చొంపి మధ్యలో ఉన్న గెడ్డ వద్ద వంతెన నూతనంగా నిర్మించాలని ఎప్పటి నుంచో ఎమ్మెల్యేలకు, మంత్రులకు, స్థానిక నాయకులకు, అధికారులకు గ్రామస్తులు విన్నవించినా పట్టించుకొనే నాథుడు లేదు. నిన్న రాత్రి కురిసిన గులాబ్ తుపాన్ వల్ల చొంపి గెడ్డ వంతెనపై నుంచి బురద నీరు ఉప్పొంగిపోయి వస్తుంది. స్పందించిన జనసేన పార్టీ నాయకులు గెడ్డ దగ్గర వెళ్లి నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పై వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. వంతన పై నుండి భారీగా బురద నీరు రావడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. నాలుగు పంచాయితీలు ప్రజలు రాకపోకలకు భయంగా ఉంది. వంతనే కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి నూతన వంతెన నిర్మించాలని జనసేనపార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదలు చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే మండల కేంద్రంలో ఉద్యమం చేస్తామని తెలియపరుస్తున్నాం. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యులు కొనెడి లక్ష్మణ్ రావు, మండల నాయకులు అర్జున్ రామకృష్ణ మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడికి పరామర్శ

**ఆర్థిక సాయం అందజేత**



తణుకు, (జనస్వరం) : 7వ వార్డు ఇందిరమ్మ కాలనీలో వైసీపీ నాయకుల దాడిలో పిల్లాడి పూర్ణ రామారావు తీవ్రంగా గాయ పడటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తణుకు నియోజకవర్గం జనసేన నాయకులు అనుకుల రమేష్, పిల్లాడి పూర్ణ రామారావు కుటుంబాన్ని పరామర్శించి జనసేన పార్టీ తరపున భరోసా ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా అనుకుల రమేష్ మాట్లాడుతూ తణుకు నియోజకవర్గం లో ఏ జనసైనికుడికి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా జనసేన శ్రేణులు అందరూ కలసి 47500రూపాయలు భాదిత జనసేన కార్యకర్త పిల్లాడి రామారావు వైద్య నిమిత్తం అనుకుల రమేష్ భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కానూరి మాధవ రాయుడు, ముత్యాల శివ రామకృష్ణ, అడబాల మణికంఠ, ఆవాల సాయి, భూపతిరాజు విజయకుమార్ రాజు, తామరపల్లి సాయి, నెయ్యల శివ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ రెడ్డికి కులపిచ్చి లేదని ఎవరైనా కాదనగలరా?

- క్రిస్టియన్స్ ని ఓటు బ్యాంకు వాడుకుంటూ నామినేటెడ్ పదవుల్లో వారికి అన్యాయం చేసిన మాట వాస్తవం కాదా?
- నామినేటెడ్ పదవుల్లో వెయ్యికిపైగా పదవులు వారి సామాజిక వర్గానికి కేటాయించడాన్ని కులపిచ్చి అంటారా సామాజిక న్యాయం అంటారా?
- సామాజిక న్యాయం పేరుతో తన సొంత సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటున్న సీఎం జగన్
- ఈ మధ్య కొంతమందికి అనారోగ్యం వచ్చి ఆపరేషన్ చేయించుకుని మతిస్థిమితం సరిగా లేదనుకుంటూ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు నోరు అదుపులో పెట్టుకోవాలి?
- రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్




విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ సినీ నటుడు పోసాని కృష్ణమురళి మతిస్థిమితం తప్పిందని అందుకే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, దమ్ముంటే సీఎం జగన్ రెడ్డికి కులపిచ్చి లేదని నిరూపించాలన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు గాని ఇతర ముఖ్యమైన పదవులు అన్నీకూడా జగన్ వారి సామాజిక వర్గం నుంచే భర్తీ చేశారని తెలిపారు. వెయ్యికి పైగా తన సామాజిక వర్గం వారికి కట్టబెట్టారని అందుకు సంబంధించిన వివరాలన్నీ పోసాని కూడా పంపిస్తామని అప్పుడు వారు జగన్ కి అని బహిరంగంగా ప్రకటించాలన్నారు. క్రిస్టియన్స్‌ని ఓటు బ్యాంకు వాడుకుంటూ నామినేటెడ్ పదవుల్లో వారికి అన్యాయం చేసిన మాట వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నించారు. నామినేటెడ్ పదవుల్లో వెయ్యికిపైగా పదవులు వారి సామాజిక వర్గానికి కేటాయించడాన్ని కులపిచ్చి అంటారా.. సామాజిక న్యాయం అంటారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం పేరుతో తన సొంత సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటున్న సీఎం జగన్ మాత్రమేనన్నారు. ఈ మధ్య కొంతమందికి అనారోగ్యం వచ్చి ఆపరేషన్ చేయించుకుని మతిస్థిమితం సరిగా లేదనుకుంటూ అందుకే ఇష్టానుసారం మాట్లాడుతున్నారు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు.

## పవన్ కళ్యాణ్‌పై నోరు జారితే ఉపేక్షించం

### రైల్వేకోడూరు జనసేన నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు



రైల్వేకోడూరు, (జనస్వరం) : రైల్వే కోడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆడిటర్ గంధం శెట్టి దినకర్ బాబు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు దినకర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి మంచి పరిశ్రమలు తీసుకురాలేని ప్రస్తుత ప్రభుత్వం, సినీ పరిశ్రమను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించటం మంచిది కాదని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విమర్శించారని తెలిపారు. ఈపాటి విమర్శకి ప్రభుత్వ పెద్దలు అందరూ పనిగట్టుకుని స్పందించడం విడ్డూరంగా ఉందని, ఆ విమర్శలను ఖండించారు. రాష్ట్రంలో అనేక సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం సినీ పరిశ్రమ ఆదాయం పైన దృష్టి పెట్టడమే దీనికి ప్రధాన కారణంగా పేర్కొన్నారు. 151 ఎమ్మెల్యేలు ఉన్న వైసీపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ కార్యక్రమాల పేరుతో వృధా చేయడం సమంజసం కాదని తెలిపారు. రాజకీయాలలో నిజాయితీ, నిబద్ధత లేని వారి విమర్శలను జనసేన పార్టీ పట్టించుకోదన్నారు. పవన్ కళ్యాణ్‌పై వస్తున్న విమర్శలను ధైర్యంగా తిప్పికొట్టే సామర్థ్యం జనసేన కుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులు సన్నాసి పనులు చేస్తున్నారు

### కృష్ణా జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్

కృష్ణా, (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శనివారం రిపబ్లిక్ సినిమా ఫంక్షన్‌లో సినిమా పరిశ్రమపై సినిమా వారు పడుతున్న ఇబ్బందుల గురించి పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దానికి నిన్న రాష్ట్ర మంత్రులు విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడిన దానికి మంత్రుల యొక్క తీరు మీద జగ్గయ్యపేట పట్టణంలో కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రులు నిన్న ఆదివారం కావటంతో పాపం ఒకరోజు ప్రజాసేవాకి విరామం ఇచ్చి సన్నాసి మంత్రులు అందరూ మీడియా ముందుకు వచ్చి సన్నాసి వేషాలు వేస్తున్నారు. పవన్ కళ్యాణ్‌ని ఏంమాట్లాడిన, ఏం చేసినా పట్టిచ్చుకోమని అంటుంటేనే మొన్న మా అధ్యక్షులు మాట్లాడిన దానికి ఒక్కొక్కరుగా టైం టేబుల్ వేసుకుని మీడియా ముందుకి వచ్చారని అందులో ముందుగా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అని విజయవాడలో నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి మా పోతిన మహేష్ ఇస్తున్న స్ట్రోక్‌కి మైండ్ బ్లాక్ అయిపోయి ఎక్కడ మంత్రి పదవికి ఎసరు వస్తాదో అని భయపడి ప్రతిసారి అవసరమైన విషయాలు తప్ప అనవసరమైన విషయాలు అన్ని మాట్లాడతారని, రాష్ట్రంలో దేవలయాలపై జరుగుతున్న దాడుల మీద స్పందించరని, దోషులను గుర్తించరని, దుర్గమ్మ గుడిలో జరుగుతున్న అవినీతి గురించి విచారణ చేపట్టరని, వీటి మీద మీరు మాట్లాడాలని తెలిపారు. మీరు మీడియా ముందుకి వచ్చి ఎంత నటించిన మిమ్ముల్ని మంత్రి పదవి నుంచి తీసేయడం ఖాయమని తెలిపారు. ఇంకొక మంత్రి బొత్స సత్యనారాయణ గురించి కిషోర్ కుమార్ మాట్లాడుతూ బొత్స మీరు పెద్ద వారు మీకు నోరు ఉంది కదా అని ప్రతిసారి మీడియా ముందుకు వచ్చి తుత్తుతూ, తత్తాత అని మాట్లాడి మీ వాక్చాతుర్యాన్ని చూపించకోరదని తెలిపారు. మంత్రి అనిల్ కుమార్ గురించి మాట్లాడుతూ విషయ పరిజ్ఞానం లేని మంత్రుల్లో ముందు వరుసలో ఈయన ఉంటారని, వీధి రౌడీలు కొట్టుకుంటూ తిట్టుకుంటూ మాట్లాడితే ఎలా ఉంటదో ఈయన తీరు కూడా అంతే ఉంటదని మండి పడ్డారు.



బెట్టింగులు చేసుకోక సినిమా పరిశ్రమ గురించి మీకు ఎందుకు అని తెలిపారు. ఇంకొక మంత్రి ముఖ్యమైన మంత్రి పేర్ని నాని ఈయనకి స్క్రిప్ట్ కొంచం ఆలస్యంగా వచ్చినట్టు ఉందని, ఈయన మంత్రి శాఖ గురించి ఏరోజు కూడా మాట్లాడరని పవన్ కళ్యాణ్ ఎప్పుడు ఏది మాట్లాడిన పిచ్చి వాగుడు వాగడం మాత్రమే తెలుసని, కులాలు తీసుకొచ్చి కులాల ప్రస్తావనతో రాజకీయం చేస్తారని, ఒక ప్రజానాయకుడిని, ఒక కులానికి అంటగట్టి మా వాడు, మా అది ఇది అని నోటికీ వచ్చినట్టు మాట్లాడితే మర్యాదగా ఉండదని, ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. 2018 లో ఉన్న ఇసుక ధర 1300, 1600 ఉంటే నేడు 5000 కు పైగా మీరు అవినీతి చేసుకుని ఆముకుంటుంటే లేని తప్పు సినిమా వారు కోట్లు ఖర్చుపెట్టి సినిమా తీస్తే 100 రు. టికెట్ రెండు రోజులు పాటు 1000 రూ లకి అభిమానులు వారి సొంత డబ్బు పెట్టుకుని కొనుక్కుని వెళ్లి చూస్తే తప్పు ఏంటి అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన అన్ని మాటలకు మాట్లాడిన ఈ మంత్రులు వివేకానందరెడ్డి హత్య గురించి మా అధ్యక్షులు మాట్లాడితే దాని గురించి ఎందుకు మాట్లాడడలేదని తెలిపారు. మరొక్క మారు మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద ఇష్టమొచ్చినట్టు నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఆయన ఉరుకున్న మేము చూస్తూ ఊరుకోమని జాగ్రత్తగా ఉండాలని త్వరలోనే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని తరిమేసే రోజులు త్వరలోనే ఉన్నాయని తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం తగదు

### చిట్వేలి జనసేన నాయకులు మాదాసు శివ రాయల్



చిట్వేలి, (జనస్వరం) : నిజాయితీకి మారు పేరు అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద వైసీపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు శివ రాయల్ ఖండించారు. మీకు చిత్తశుద్ధి ఉంటే కాపుల రిజర్వేషన్ల గురుంచి మాట్లాడాలని, అలాగే బడ్జెట్ లో కాపులకు కేటాయించిన నిధుల మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం కాపులకు చేసింది ఏమి లేదని, అనవసరంగా పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేయడం తగదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిట్వేలి మండల నాయకులు, నానబల మహేంద్ర, నాగిశెట్టి నాగేంద్ర, పగడాల శేషాద్రి, యెద్దల చెంగల్రాయుడు, తోట శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



అరకు, (జనస్వరం) : గులాబ్ తుఫాను బాధితులకు బియ్యం పంపిణీ చేసిన జనసేన నాయకులు మాజీ ఎంపిటిసి సాయిబాబా, దూరియా, సిహెచ్.మురళి, విశాఖ ఏజెన్సీ ప్రాంతమైన అరకు నియోజకవర్గం పరిధిలో గల అనంతగిరి మండలం రేగుశోభ పంచాయతీ పరిధిలో గల, హేక్టగుడా గ్రామంలో మంగళవారం జనసేన పార్టీ జన సైనికుడు Ex ఎంపిటిసి సాయిబాబా, దూరియా, జడ్పిటిసి అభ్యర్థి సిహెచ్ మురళి ఆధ్వర్యంలో ముందుగా తుఫాన్ వల్ల ఇల్లు నష్టపోయిన బాధితురాలు ఇంటి వద్దకు వెళ్లి, పరామర్శిస్తూ, వారికి భరోసా నిస్తూ బాధితులకు ఉచితంగా బియ్యం, సరుకులు పంపిణీ చేశారు. అనంతరం రోజువారీగా కూలి పనులు చేసుకుంటూ బతికే గిరిజనులు, మూడు రోజుల నుంచి గులాబ్ తుఫాన్ వల్ల కూలికి వెళ్లలేక, పూట గడవని పరిస్థితిలో ఉన్న గిరిజన బాధితులకు, జనసేన ఆధ్వర్యంలో వారి ఇంటి వద్దకు వెళ్లి, ప్రతి ఒక్క బాధితులకు డోర్ డెలివరీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లా డుతూ, రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నేడు మీ గ్రామంలో పర్యటించడం జరిగిందని, జనసేన పార్టీ జనం కోసమే పుట్టిందని నీకోసం, అందరికోసం జనసేన పార్టీ ముందుకు ఉంటుందని గిరిజనులతో సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసైనికులు, రామారావు, సురేష్, గిరిజనులు పాల్గొన్నారు.

## మంత్రులు చేసిన వ్యాఖ్యలు సరికాదు

### రాజంపేట జనసేన నాయకులు బాల సాయి కృష్ణ

రాజంపేట, (జనస్వరం) : రిపబ్లిక్ మూవీ ప్రీరిలీజ్ ఫంక్షన్ లో సినిమా ఇండస్ట్రీ ప్రభుత్వ ధోరణి ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల్ని వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ, వెల్లంపల్లి శ్రీనివాస్, అనిల్ కుమార్ యాదవ్ తప్పు పట్టడాన్ని రాజంపేట జనసేన పార్టీ నాయకులు బాల సాయి కృష్ణ తీవ్రంగా ఖండించారు. పారదర్శకత పేరుతో ప్రభుత్వం సినిమా టిక్కెట్లు అమ్మడం ఏంటి, ప్రభుత్వ బాధ్యత మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్య, ఉపాధి కల్పన, ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు వేయడం, మద్యపానం నిషేధం ధరల నియంత్రణ అనే నినాదాలతో అత్యధిక సీట్లతో గెలిచిన వైసీపీ ప్రభుత్వం మద్యాన్ని నేరుగా పిచ్చి పిచ్చి బ్రాండ్ల పేరుతో అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు. రోడ్లు పాడయ్యాయి అని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినా ఎలాంటి చర్యలు లేదు. కరోనా సమయంలో మెడికల్ మాఫియా ప్రజలను దోచుకుంటే ఎలాంటి కదలిక లేదు, కార్పొరేట్ స్కూల్స్ లక్షల్లో విద్యార్థుల నుండి ఫీజు వసూలు చేస్తూ ఉంటే చిన్న చిన్న స్కూల్లో యాజమాన్యాలను వేధిస్తూ కార్పొరేట్ స్కూల్స్‌ను ప్రోత్సహిస్తున్నారు. పెరిగిపోతున్న కరెంట్ ధరలను నియంత్రించే చర్యలు శూన్యం. కులానికి కార్పొరేషన్ పేరిట కులాలను వేరుచేసి వాటి నిధులను వివిధ సంక్షేమ పథకాలకు వాడటమే కాకుండా ఆ కార్పొరేషన్లను అప్పుల్లో దించి ఈ ప్రభుత్వం పారదర్శకత కార్పొరేషన్ మీద ఎంత లోన్ తీసుకున్నారు ఎంతమందికి వాటి ద్వారా మేలు జరిగిందని శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి.

## భరతమాత తల రాతను మార్చిన విధాత "గాంధీ"

### జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్



విజయవాడ, (జనస్వరం) : మహాత్మా గాంధీ 152వ జయంతి వేడుక లకు జనసేన పార్టీ నాయకులు భక్తుల వెంక టేష్, ఆలమూరు సాంబశివ రావు ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. మహేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భరతమాత తల రాతను మార్చిన విధాత అని, గాంధీ సత్యం, అహింస శాంతి మార్గాలు సూచిస్తే నేడు వైసీపీ ప్రభుత్వం మాత్రం అసత్యం హింస అశాంతి అన్యాయాలు అక్రమాలు అవినీతి మార్గాలు ఎంచుకొని పాలన సాగిస్తుందని, రోడ్డు సెస్ ద్వారా ప్రజల వద్ద నుండి ఒక రూపాయి చొప్పున ప్రతి లీటర్ డీజిల్, పెట్రోల్ అమ్మకాలపై భారం మోపి1500 కోట్లు రూపాయలు జగన్ రెడ్డి ప్రభుత్వం వసూలు చేసిందని కానీ కేవలం గోతులు పడ్డా రోడ్ల మరమ్మతులు కోసం 200 కోట్ల రూపాయలు మంజూరు చేశారని మిగిలిన 1300 కోట్ల రూపాయలు ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీజీ జయంతి ఒక్కరోజు ముందున్న బ్రాందీ పాలసీ ప్రకటించిన జగన్మోహన్ రెడ్డికి గాంధీజీకి నివాళులర్పించిన అర్హత లేదన్నారు.

## పోతిన మహేష్ గొప్ప పోరాటాయోధుడు

### జనసేన పార్టీ కార్యకర్త గురువు మదన్




విజయవాడ, (జనస్వరం) : విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం గురువు మదన్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఆనందోత్సవాల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురువు మదన్ మాట్లాడుతూ పోతిన వెంకట మహేష్ గొప్ప పోరాటాయోధుడు అని అన్నారు. ప్రజాసమస్యలపై నిత్యం తన గొంతుకను వినిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వల్లం శెట్టి రాజు, దేవానంద్, రెడ్డిపల్లి నవీన్, చిరంజీవి, జనసైనికులు, మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ పర్యటన అంటే వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది

- శ్రమదానం చేస్తున్న జనసేన నాయకులు కార్యకర్తలను అడ్డుకోవడం దుర్మార్గం.
- సీఎం వస్తే రోడ్లు వేసే వారు నేడు పవన్ కళ్యాణ్ పర్యటిస్తే రోడ్లు వేస్తున్నారు.
- సీఎం వైఎస్ జగన్ రెడ్డికి ప్రచార పిచ్చి
- వైఎస్ఆర్ లేకపోతే సీఎం జగన్ ఒక బచ్చ అని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అంగీకరించినట్లేనా..?
- సీఎం జగన్ కి గాంధీ జయంతి అర్హత లేదు
- రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటన అంటే వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది, వెన్నులో వణుకు మొదలైంది, చెమటలు పట్టడం మొదలైందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు. గోతులు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేయాలని పవన్ కళ్యాణ్ ఒక పిలుపునిస్తే రాష్ట్రవ్యాప్తంగా పనులు మొదలయ్యాయన్నారు. గతంలో ముఖ్యమంత్రి వస్తే రోడ్లు వేసేవారు నేడు పవన్ కళ్యాణ్ పర్యటిస్తే రోడ్లు వేస్తున్నారని, ప్రజలు చర్చించుకుంటున్నారని, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదంటున్న వైసీపీ పెద్దలు మరి ఎందుకు రోజుకు పది మంది మంత్రులు, ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారు బయటికి వచ్చి ఎందుకు సమావేశాలు పెట్టి నోరు పారేసుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. కోవిడ్ ఆంక్షలు పవన్ కళ్యాణ్ కేగాని సీఎం జగన్ కి వర్తించవా అని? ఈ రోజున ప్రచార ఆర్భాటం కోసం బెంజ్ సర్కిల్ వద్ద క్లీన్ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, ఇదే కార్యక్రమాన్ని ఇంట్లో ఉండి కూడా స్విచ్ నొక్కి కార్యక్రమం చేయవచ్చని కానీ ప్రచార ఆర్భాటం కోసమే ఈ విధంగా ఏర్పాటు చేశారని, కోవిడ్ రాదని జగన్‌కి ఏమైనా చెప్పిందా అని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగా పోటీ చేయలేదని, అనేక చీకటి ఒప్పందాలు చేసుకుందని, పక్క రాష్ట్రాల బీసీ నేతలు, పచ్చనోట్లు, గులాబీ పార్టీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేశారని ఈ విషయాన్ని వైసీపీ నాయకులు మర్చిపోయినట్టు ఉన్నారని మీడియా ఉంది కదా అని ఇష్టానుసారం మాట్లాడితే ఉపేక్షించేది లేదన్నారు. రోడ్డు సెస్ ద్వారా వైఎస్ జగన్ ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలు వసూలు చేసిందని ఇందులో కేవలం 200 కోట్ల రూపాయలకు కాంట్రాక్టు ఇచ్చారని మిగిలిన 1300 కోట్ల రూపాయలు సీఎం జగన్ జేబులోకి వెళ్లాయయని, దీనిపై వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో పనులు చేయడానికి కాంట్రాక్టర్లు భయపడి పారి పోతున్నారని, గతంలో చేసిన పనులకు డబ్బులు చెల్లించకపోతే కాంట్రాక్టర్లు ఏ విధంగా ముందుకు వస్తారో వైసిపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. రెండున్నరేళ్లుగా వైసీపీ నాయకుల బూతుపురాణం విని ప్రజలు చీదరించుకుంటున్నారని, నేడు పవన్ కళ్యాణ్ ఒక మాట అన్నందుకు పది మంది మంత్రులు బయటికి వచ్చి ఇష్టానుసారం బూతులు మాట్లాడుతున్నారని, వైసీపీ నాయకులను ఒక్కమాట అంటేనే వారికి నొప్పి కలిగిందని అని, మరి రెండున్నర సంవత్సరాల నుంచి ఇష్టానుసారం మాట్లాడుతున్న వారి పదజాలాన్ని ఎందుకు సీఎం నియంత్రించలేక పోయారా సమాధానం చెప్పాలన్నారు. వైసీపీ నాయకుల బూతు పంచాంగం ఎలా ఆపాలో పవన్ కళ్యాణ్‌కి బాగా తెలుసాని, ఇక నుంచైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే మిమ్మల్ని తప్పనిసరిగా క్రమశిక్షణలో పెట్టే బాధ్యత పవన్ కళ్యాణ్ తీసుకుంటారన్నారు. మహాత్మా గాంధీ జయంతికి ఒక్కరోజు ముందు బ్రాందీ పాలసీ ప్రకటించి మద్యం అమ్మకాలు ప్రోత్సహించే లాగా జివో జారీ చేసిన వైఎస్ జగన్ కి గాంధీ జయంతి అర్హత లేదన్నారు.

వైఎస్సార్ లేకపోతే అసలు జగన్ రెడ్డి ఎవరని తండ్రి ఫోటో అడ్డం పెట్టుకొని ఓట్లు అడుక్కునే వ్యక్తి జగన్ అని, సీఎం జగన్ రెడ్డి సంఘ సంస్కర్త? లేక జాతి నాయకుడు అని? వైఎస్సార్ లేకపోతే జగన్ ఒక బచ్చ అని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అంగీకరించినట్లేనని, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని గతంలో వారి ఇంటిని ముట్టడిస్తామని వస్తే పోలీసులు అడ్డంపెట్టుకుని పారిపోయారని ఇంకొకసారి పిచ్చి వాగుడు వాగితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ఘనంగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ జన్మదిన వేడుకలు








విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ జన్మదిన వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు.

నల్లబిల్లి కనక ఆధ్వర్యంలో కోమల విలాస్ సెంటర్ వద్ద పోతిన వెంకట మహేష్ తో కేక్ కటింగ్ చేయించారు. అనంతరం వంద మందికి వస్త్ర దానం, 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

– 45వ డివిజన్ స్థానిక నాయకులు బావిశెట్టి శ్రీనివాస్, సలుగు నాని ఆధ్వర్యంలో మహేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్, విజయవాడ నగర కార్యదర్శి శనివరపు శివ, స్థానిక నాయకులు బొమ్ము రాంబాబు దంపతులు పాల్గొన్నారు.

– 50వ డివిజన్ జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పోతిన మహేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిళ్ళ శ్రీను పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం 300 మందికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నూనె సోమశేఖర్. మద్దెల కనకారావు, సాబిన్ కార్ నరేష్, సయ్యద్ ముబిన, పిల్ల రవి, రెడ్డిపల్లి గంగాధర్, రామిశెట్టి మురళి, చొక్కెరనగేష్, వినోద్, రాంబాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

– 41 డివిజన్ యువనాయకులు రాజా నాయకుడు, నగర సంయుక్త కార్యదర్శి తిరునగరి మురళి కృష్ణ, 41 డివిజన్ నాయకులు కురాకుల సురేష్, స్థానిక భవనిపురంలో కేక్ కట్ చేసి 200 మందికి మహిళలకు చీరలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జనసేన నగర ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్, స్థానిక 40 డివిజన్ నాయకులు ఎస్ కె ఐజ, స్థానిక కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

– 37 డివిజన్ సామరంగచౌక్ వద్ద శిరంశెట్టి రాము, తవ్వ మారుతి, అడ్డగిరి పుల్లారావు మిత్ర బృందం ఆధ్వర్యంలో మహేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు శివ శంకర్, బొలిశెట్టి వంశీ కృష్ణ, పాల్గొని కేక్ కటింగ్ చేసి అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి మోవిన, ఏన్నమనేని కృష్ణ, జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

– 39 డివిజన్ నాలుగు స్తంభాలు సెంటర్ వద్ద జనసేన పార్టీ కృష్ణాజిల్లా లీగల్ సెల్ కార్యదర్శి గంజి పవన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం 200 మందికి అన్నదానం చేశారు.

– వాగు సెంటర్ వద్ద చుక్కల నగేష్ అండ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మహేష్ పుట్టినరోజు సందర్భంగా 100కి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

– 53 డివిజన్ డివిజన్ లో కొత్తపేట చేపల మార్కెట్ వద్ద రేకపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్ బొలిశెట్టి వంశీ కృష్ణ కుమార్ పాల్గొన్నారు

– 52వ డివిజన్ బ్రాహ్మణ వీధిలో జనసేన పార్టీ నగర కార్యదర్శి బట్ట సాయి కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం 200 మందికి స్వీట్స్ పంపిణీ చేశారు.